




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 2, జూలై, 2025




# కలెక్టర్ సార్ దయ చూపండి..

- మా వంతెన కష్టాలు తీరేదెప్పుడో?..
- ఏళ్ల తరబడి తాటి మొద్దులే వారి ప్రయాణం ఆధారం
- బ్రిడ్జి నిర్మాణానికి వినతులు పట్టించుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు
- సర్వసభ సమావేశంలో ప్రశ్నించిన మాజీ ఎంపీటీసీ వంశీకృష్ణ..
- ఫలితం మాత్రం శూన్యం

వివరాలు 2 లో..

దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- ఆ మార్గంలో ప్రయాణం ప్రమాదం అని తెలిసిన ఆ రెండు గ్రామాల ప్రజలు తప్పక వారు భయం భయంతోనే రాకపోకలను సాగిస్తుంటారు. నాలుగు దశాబ్దాలుగా వారి సమస్యను తీర్చాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మోర పెట్టుకున్న పట్టించుకునే నాధుడే లేడని, తమకు వంతెన కష్టాలు తీరేది ఎప్పుడు అని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఈ మార్గంలోనే స్కూలు పిల్లలు కాలేజీ విద్యార్థులు అటు ఇటు గ్రామాల స్థానికులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కలెక్టర్ సార్ దయచూపి తమ సమస్యను తీర్చాలని స్థానికులు వేడుకుంటున్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి తాళి పేరు ప్రాజెక్టు కాలువ ప్రయాణిస్తూ ఉంటుంది.


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :

ఖమ్మంజిల్లాలో ని మండలాల నుండి రూరర్ రిపోర్టల్ కావలెను..

సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,
సెల్ : 91820 39525




# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

- విద్యార్థులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్
- సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలి
- మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం, సూర్య బ్యూరో : కనీస విద్యా ప్రమాణాలు ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. మంచుకొండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల తెలుగు పద్యాలు, ఆంగ్లం చదివే పరిజ్ఞానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని విద్యాధికారులకు సూచించారు.

2లో




- ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు
- వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి
- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

8లో



సూర్య
www.suryaa.com

బుధవారం 2, జూలై, 2025

# కలెక్టర్ సార్ దయ చూపండి

**మొదటి పేజీ తరువాయి**

ఈ కాలువలో ఇరువైపుల అటు ఇటుగా 30 కుటుంబాలు జీవిస్తూ నిత్యం వారి రాకపోకలను సాగిస్తుంటారు. విద్యార్థులు చదువులకు వెళ్లాలన్న స్థానికులు వారి వ్యవసాయ పనులకు వెళ్లాలన్న తాటి దిమ్మలపై నిర్మించుకున్న ఈ వంతెన పైనే వారి ప్రయాణాలు కష్టమైన సాగిస్తుంటారు. దూర భారత దగ్గర కావడంతో చుట్టూ తిరిగి రావాలంటే ఐదు కిలోమీటర్లు దూరం అవుతుందని ప్రయాణం ప్రమాదం అని తెలిసిన కొనసాగిస్తూ ఉంటారు. ఎలా తరబడి ఈ సమస్య తీర్చాలని అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ మార్గంలోనే ఆశ్రమ పాఠశాల వెళ్లే విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూడా అప్పుడప్పుడు రాకపోకలు సాగిస్తుంటారని అయినా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలంటే మాత్రం ఎవరు పట్టించుకోవడంలేదన్నారు.

### కలెక్టర్ సార్ దయ చూపండి... ఏళ్ల తరబడి బ్రిడ్జి కొరకు ఎదురుచూపులు

మారుతున్న కాలంలో ప్రతి గ్రామానికి నీరు రోడ్డు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాలు ప్రకటనలు చేస్తున్న ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో సమస్య మాత్రం తీరడం లేదని చెప్పాలి. మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి రామచంద్రపురం గ్రామంలో ఏడాది గా ప్రవహిస్తున్న తాలుపేరు ప్రాజెక్టు కాలువతో అటు ఇటు ప్రయాణించడానికి ఇబ్బందులు గురవుతున్నామని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నపించుకున్న సమస్య మాత్రం తీరడం లేదని స్థానికులు ఏదైనా వ్యక్తం చేస్తున్నారు. గత రెండు ఏళ్ళ క్రితం డి ఈ స్థాయి అధికారి వచ్చి పరిశీలించి కొలతలు అంటూ తీసుకొని కర్మరుగైపోయారని నేటికీ ఆయన ఆచూకీ లేదని స్థానికులు మండిపడ్డారు. రాబోయే రోజుల్లో కాలువ నీరు అధికంగా ప్రవహిస్తూ ప్రమాదాలకు జరిగే అవకాశం ఉందని, కలెక్టర్ సార్ దయచూపి బ్రిడ్జి నిర్మాణం కాకపోయినా లక్ష రూపాయలతో ప్రయాణించడానికి ఒక ఐరన్ వంతెనైన నిర్మించాలని స్థానికులు కోరారు.

### మండల సర్వసభ సమావేశంలో ప్రశ్నించిన మాజీ ఎంపీటీసీ వంశీకృష్ణ

రామచంద్రపురం గ్రామంలోని ఆ 30 కుటుంబాలు గత ఏళ్ళ తరబడి ఎదుర్కొంటున్న సమస్యను గత పాలకమండలి ఆఖరి



సర్వసభ సమావేశంలో మాజీ ఎంపీటీసీలు వంశీకృష్ణ, రామారావు సమస్యపై అధికారులకు తెలియజేసి ప్రశ్నించగా సర్వసభ సమావేశంలో ఉన్నటువంటి ఇరిగేషన్ జె ఈ రాజ్ సుహాస్ సమస్యపై వివరణ ఇస్తూ తప్పకుండా పరిశీలించి బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తామని దగ్గర్లోని లేనిపక్షంలో వారికి ప్రత్యామ్యంగా ఐరన్ వంతెన ఏర్పాటు చేస్తామని తెలిపారని వంశీకృష్ణ అన్నారు కానీ నేటి వరకు సమస్యపై అధికారి పరిశీలించకపోగా పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు.

### బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు రానివ్వం" : రాజారావు స్థానికుడు



తమకు రాకపోకలకు తాళి పేరు ప్రాజెక్టు కాలువ పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరిన ఎవరు పట్టించుకోవడంలేదని వృద్ధులు, విద్యార్థులు ఈ మార్గంలో ప్రయాణించాలంటే వారికి ఒకరు తోడు ఉండి దాటించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చుట్టూ తిరిగి రావాలంటే నాలు కిలోమీటర్లు దూర భారం వల్ల ఈ మార్గాన్ని ఎంచుకోవడం జరుగుతుందని తమ సమస్యను తీర్చకపోతే ప్రాణం ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ గ్రామంలోకి రానివ్వమని అన్నారు. ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంలో గ్రామాల్లోకి వచ్చినప్పుడు మేము గెలిస్తే తప్పకుండా బ్రిడ్జి నిర్మాణం చేపడుదాం అని వాగ్దానాలు చేస్తున్నారే తప్ప తమ సమస్యను పరిష్కరించడం లేదన్నారు.

### గ్రామస్తులు బ్రిడ్జి కొరకు దరఖాస్తు సమర్పించాలి- ఇరిగేషన్ అధికారి రాజ్ సుహాస్

రామచంద్రపురం గ్రామస్తులు వచ్చి దరఖాస్తు సమర్పిస్తే పై అధికారులకు తెలియజేసి వారి సూచనలతో బ్రిడ్జి నిర్మాణం కొరకు ఎస్టిమేషన్ వేసి పంపించడం జరుగుతుందని ఆ మార్గంలో దగ్గర్లో 3 కిలోమీటర్ల దూరంలో రెండు బ్రిడ్జి నిర్మాణాలు ఉండటం వల్ల సాధ్యం కావడంలేదని అయినా స్థానికుల సమస్య దృష్టిలో ఉంచుకొని బ్రిడ్జి ఏర్పాటు చేయడానికి అధికారులకు తెలియజేస్తానని ముందుగా గ్రామస్తులు వచ్చి దరఖాస్తు సమర్పించాలని ఆయన సూర్య ప్రతినిధికి తెలిపారు.

# గ్రామీణ వైద్యుల సేవలు అమోఘం..









### వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మారుమూల గిరిజన గ్రామాలలో సైతం వైద్య సేవలను అందిస్తూ ప్రాథమిక వైద్యానికి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్న గ్రామీణ వైద్యుల సేవలు అమోఘం అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక వాసవి భవన్ లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ఎంపి వైద్యులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ పేదవాడు దైవంగా కొలిచే ఏకైక వైద్యుడు గ్రామీణ వైద్యుడు అని అన్నారు. పల్లె గ్రామాలలో ప్రజలలో ఉంటూ ప్రాథమిక వైద్యానికి సహకారం అందించి ఉన్నతమైన వైద్యానికి పట్టణాలలో ఉన్న స్పెషలిస్టులను ఆశ్రయించి జబ్బు నయం అయ్యేవరకు వారి కుటుంబ సభ్యుడి లా వారిని అక్కున చేర్చుకునే కనిపించే దైవం గ్రామీణ వైద్యుడని అన్నారు. గ్రామీణ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించి వారి సేవలను ప్రభుత్వము వినియోగించుకోవాలని ఆయన అన్నారు. కరోనా కష్టకాలంలో ఆర్ఎంపి వైద్యులు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. పల్లె ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను సన్మానించుకోవడం తమ బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా నరసింహారావు, మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, ఆర్యవైశ్య సంఘం నాయకులు దారా ప్రసాద్ (డి పి) సభ్యులు ప్రదీప్, వినోద్, సాయిరాం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

### వాసవి క్లబ్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామీణ వైద్యుల అధ్యక్షుడు.. ఎండి వాహబ్

డాక్టర్స్ డే సందర్భంగా గ్రామీణ వైద్యుల సేవలను గుర్తించి ఆర్ఎంపి వైద్యులను శాలువాలతో ఘనంగా సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులకు, పెద్దలకు, మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు ఎండి వహాబ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలోనే స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు స్వచ్ఛంద కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలకు గ్రామీణ వైద్యుల సహకారం అన్నివేళలా ఉంటుందని గ్రామీణ వైద్యులు సేవలు కూడా వాసవి క్లబ్ వారు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి సీనియర్ వైద్యులు పరాంకుశం తాండవ కృష్ణ,నాగేశ్వరరావు, శేషగిరిరావు, చెవ్వ గోపి, ప్రవీణ్, సాయి, గోపి, తంబళ్ల రవి, షేక్ దస్తగీర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలి

**మొదటి పేజీ తరువాయి**

ఆంతకుముందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపి రూమ్, మందుల స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి తెలుగు చదవడం, ఇంగ్లీష్ మాట్లాడటం అనర్గళంగా వచ్చేలా చూడాలని అన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేటట్లు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని, ఇందుకు ప్రారంభం నుండే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మంచి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. శిశువుల ఎదుగుదల మానిటరింగ్ నిరంతరం చేయాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు వంద శాతం టీకాలు వేయించాలని అన్నారు. కలెక్టర్ పర్యటన సమయంలో జిల్లా విద్యాధికారి ఎస్. సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయురాలు కరుణ కుమారి, వైద్యులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# సిపిఐ నూతన మండల కమిటీ ఎన్నిక..



**దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** సిపిఐ నూతన మండల కమిటీని మంగళవారం వివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన 20వ మండల మహాసభలో ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శిగా బొల్లోజు వేణు, సహాయ కార్యదర్శిగా తాటిపూడి రమేష్,కాకా వెంకటేశ్వర్లు పేరుతో పాటు 53 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్న బుల్లోజు వేణు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చినటువంటి ఈ బాధ్యతను నిత్యం ప్రజలతో ఉంటూ వారి సమస్యల పట్ల పరిష్కారం తీసుకో కృషి చేస్తానన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సొసైటీ చైర్మన్ అన్న శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచనలు తెలిపిన ఏఈ గాడ్ విన్



**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలంలోని పడమటి నర్సాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు జూలూరుపాడు మండల హౌసింగ్ ఏఈ గాడ్‌విన్ పలు సూచనలు చేసారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. నిర్మాణానికి కావలసిన ఇసుకను ప్రభుత్వం కూపన్ ద్వారా ఉచితంగా సరఫరా చేస్తుందని, రవాణా ఖర్చులు లబ్ధిదారులు పెట్టుకోవాలని తెలిపారు. ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలని, మండల అధికారుల పర్యవేక్షణలో ముగ్గు పోయడం జరుగుతుందని హౌసింగ్ ఏఈ గాడ్ విన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి హారిక, మండల కాంగ్రెస్ నాయకులు లేళ్ల గోపాల రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా కంది విత్తనాలు పంపిణీ : ఎమ్మెల్యే



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కోయగూడెం గ్రామంలో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య రైతులకు ఉచితంగా కంది విత్తనాలు మంగళవారం పంపిణీ చేసారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ కింద టేకులపల్లి మండలానికి 21 క్వింటాల్ కంది విత్తనాలు కేటాయించడం జరిగిందన్నారు. వాటిని కోయగూడెం గ్రామ రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు.ఇంకా టేకులపల్లి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాలను భూమిలో వేయడానికి మాత్రమే ఇచ్చియున్నారు. కనుక రైతులు భూమిలో విత్తుకోవాలి, కంది విత్తనాలు, పురుగు మందుతో విత్తన శుద్ధి చేసి వచ్చాయి. కనుక తినడానికి వాడరాదు అని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా – సురేందర్, ఏడిఏ గుగులోత్. లాల్‌చంద్, మండల వ్యవసాయ అధికారి అన్నపూర్ణ , ఏఈ ఓ.శ్రావణి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరభద్రం, సంజయ్,రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఈనెల 9,10 తేదీల్లో ఆధార్ మెగా క్యాంపులు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా మేగా ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9, 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం, నవభారత్, పాల్వంచలో ఈ క్యాంపులు జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5, 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అలాగే 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# త్రివేణిలో ఘనంగా డాక్టర్స్ డే



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) -** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో జాతీయ వైద్యుల దినోత్సవం మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. భారత రత్న డాక్టర్ బిదన్ చంద్ర రాయ్ జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్ అంజలి ఘటించారు. "వైద్యోనారాయణ హరి:" అనే సూక్తి సమాజంలో వైద్యుల యొక్క గొప్పదతనన్ని, అవసరాన్ని తెలియజేస్తుందన్నారు. సమాజ సేవలో వైద్యులు ముందుటారాని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు సమాజ సేవకు సూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ జి. జగదీష్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, రామ్మూర్తి, సూర్యనారాయణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్స్ సౌజన్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి





### స్థానిక సమరానికి సిద్ధం కండి

### కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపి రామసహాయం పిలుపు

### లక్ష్మీదేవిపల్లి మండలంలో ఖమ్మం ఎంపి ఆర్ఆర్ఆర్ విస్తృత పర్యటన

**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్న్యూస్) -** ప్రభుత్వ అందజేస్తున్నసంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని, స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఖమ్మం ఎంపి రామ సహాయం రఘు రాంరెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లి మండలం బంగారుచెలక, మైలారం, గట్టుమల్ల,రేగళ్ల, లక్ష్మీదేవిపల్లి, చాతకొండ, సీతారాంపురం, తెలగరామవరం, హేమచంద్రాపురం ఉమ్మడి పంచాయతీల పరిధిలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్లమురళి, తూము చౌదరి, పెద్దబాబు పాల్గొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు ఎంపికి ఘనస్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, వార్డు సభ్యులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత పార్టీ శ్రేణుల పై ఉందన్నారు. 10ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులకు ఎలా బుద్ది చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకారం ఇచ్చారో అదే రీతిలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు పలికిన వారిని గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 22వేల కోట్లతో రైతు భరోసాను అమలు చేసిందని, రూ. 12వేల కోట్లతో పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తోందని, 55 లక్షల ఇండ్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని, ఉచిత బస్సు పథకానికి రూ 4వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, మాజీ పాక్స్ డైరెక్టర్ కూచిపూడి జగన్, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్స్ ఎండి రజాక్, రైల్వే బోర్డు మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి, టెలికం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వరుస నరసింహారావు, పెట్టి ఎంకన్న, పూసమ్ సత్యనారాయణ, బుర్ర శంకర్, పాయం లక్ష్మీనరసు, బరపాటి శ్రీను, పట్టాభి, రమణారెడ్డి, బట్టు రమేష్, నరేష్, దేవరగట్ల ప్రసాద్, కొంపల్లి వీరయ్య, దయ్యాల సమ్మయ్య, ఉబ్బని రాజు, వజ్జా చందు, బోయిన్పల్లి రాము, మైనార్టీ నాయకులు అయూబ్ ఖాన్, అప్సర్ ఖాన్, అంతడుపుల కృష్ణ, సూరిబాబు, జరీనా, రమ, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు బాలపాసి, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ శ్రీను,గొల్ల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి పవన్, కసనబోయిన రామ్మూర్తి, మాజీ సర్పంచ్‌లు చింతా సుజాత, బాధవత్ అనూష, పూనెం సంధ్య, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ స్టార్స్ ఆధ్వర్యంలో డాక్టర్ సంకీర్తనకు సన్మానం



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -** జూలై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా అశ్వాపురం స్టార్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల అశ్వాపురం డాక్టర్ సంకీర్తన, డాక్టర్ శివ, గ్రామీణ వైద్యులు బోళ్ల సత్యనారాయణలను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యో నారాయణో హరి అనే సూక్తిని నిజం చేస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తున్న వైద్యులను ప్రెసిడెంట్ సత్య ప్రకాష్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సంకీర్తన, డాక్టర్ శివ మాట్లాడుతూ అశ్వాపురం క్లబ్ ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ దొడ్డ రమేష్, ట్రెజరర్ ఎన్ ప్రశాంత్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ నంబూరు వెంకన్న, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సాయినాథ్, జిఎల్టి కోఆర్డినేటర్ గుర్రం నాగేశ్వరరావు, లయన్ వసంత్, జగ్గారం సర్పంచ్, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై అసంతృప్తితో మండల ప్రజలు

### వర్గ పోరుతో అదుపుతప్పిన పాలన

### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం బీఆర్ఎస్ దే..

### బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్యవరపు సంపూర్ణ



**అశ్వారావుపేట రూరల్, సూర్య (మేజర్న్యూస్) -** కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు, నాయకుల అవినీతి, అక్రమాలు, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమల చేయలేక పోవడంతో మండల ప్రజలు విసిగిపోయారని అశ్వారావుపేట పట్టణం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు మూడు ముఠాలుగా విడిపోయి అవినీతిలో వాటాల కోసం కొట్టుకుంటున్నారే తప్ప ప్రజల బాగోగులను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఘాటుగా విమర్శించారు. అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్నారని ఈ సందర్భంగా సంపూర్ణ అభినందించారు. అమల గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, రాబోయే స్థానిక ఎన్నికల్లో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు గెలుచుకోవటం ఖాయమని అంతేకాకుండా అశ్వారావుపేట మున్సిపాలిటీలో కూడా అధిక స్థానాలు గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.

# అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం : ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, ఎవరు కూడా అధైర్య పడవలసిన పనిలేదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని మర్రిగూడెం, పోలారం, పోచారం, బోయితండా, మాణిక్యారం, ముత్తారపుకట్వా, మసివాగు, మొండితోగు గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. ఇప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా కార్యక్రమాలతో ప్రజలకు భరోసా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అనేక కార్యక్రమాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని రానున్న కాలంలో ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం కొమరారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. మాణిక్యారం గ్రామపంచాయతీలో హై స్కూల్ ఏర్పాటు కోసం గ్రామస్తులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించగా సానుకూలంగా స్పందించి ఏర్పాటు కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పులి సైదులు, నాయకులుమండల రాము, పూనెం సురేందర్, కిన్నెర నరసయ్య, తాటి బిక్షం, పులిగండ్ల మాధవరావు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, సదానందం ఉన్నారు.



# భవన నిర్మాణ సంఘ నూతన కమిటీ ఎన్నిక



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) -** అశ్వాపురం మండలం మొండికుంటలో భవన నిర్మాణ సంఘ గౌరవ అధ్యక్షులు సుంచు వీరాలు, ఏఐటీయూసీ నాయకులు వేల్పుల మల్లిఖర్జున్ ఆధ్వర్యంలో మొండికుంట భవన నిర్మాణ సంఘం నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షులు గా దారపు శ్రీను నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శి గా సర్వ కృష్ణ ఏకగ్రీవం గా ఎన్నిక అవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో కార్మికులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మేదరి సంఘం సోషల్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చింత నాగరాజు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ మేదరి సంఘం సోషల్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఇల్లందుకు చెందిన చింత నాగరాజు ఎన్నికయ్యారు. ఈనెల 6న మేదరి మహేంద్ర అనుబంధ సంఘాల నాయకుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం వరంగల్ సిటీ హంటర్ రోడ్ లోని శ్రీ కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా మేదరి మహేంద్ర సంఘం నాయకులు తెలిపారు. అదే రోజున సోషల్ మీడియా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించబడ్డ చింత నాగరాజు ప్రమాణ స్వీకార మహోత్సవం కూడా ఉంటుందని వారు తెలిపారు. నాగరాజు నియామకం పట్ల ఇలందు పట్టణంలోని పలువురు మేదరి కులస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోవత్సవం

### డాక్టర్ విజయ్ కుమార్ ని సన్మానించిన లైన్స్ క్లబ్ సభ్యులు



అశ్వారావుపేటరూరల్, సూర్య (మేజర్‌న్యూస్)- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్లకు లైన్స్ క్లబ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారని, బాధలనుంచి, విపత్తుల నుంచి ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే వైద్యులని లైన్స్ క్లబ్ సభ్యులు కొనియాడారు. కరోనా సహా అన్ని ఆరోగ్య విపత్తుల కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవని తెలిపారు. రాష్ట్రంలో కరోనాను ఎదుర్కునే క్రమంలో తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి రోగులకు సేవలందించిన ప్రతి డాక్టర్లకు, వారికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు.. పేరు పేరునా అభినందనలని పేర్కొన్నారు.అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో పేరాయిగుండెం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో డాక్టర్ విజయ్ కుమార్ ని ఘనంగా శాలవాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మైలారం రాగి గనులను పున: ప్రారంభించాలి

### కేంద్రమంత్రికిషన్ రెడ్డికి వినతి పత్రం అందించిన బిజెపి నేతలు



లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని మైలారంలో గల రాగి గనులను పునః ప్రారంభించాలని బిజెపి పార్టీ మండల కమిటీ అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ కోరారు. మంగళవారం ఈ మేరకు కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వశాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం గండి మాట్లాడుతూ మైలారంలోని రాగి గనులను మూసి వేయడం వల్ల వేలాదిమంది ప్రజలు జీవనోపాధి కోల్పోయారన్నారు. మూసివేసిన రాగి గనుల్లో నిక్షేపాలు ఉన్నాయని, ఆ నిక్షేపాలను వెలికి తీయడం వల్ల పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందడంతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు జీవనోపాధి లభిస్తుందన్నారు. కున్నేళ్లపాటు ఈ గనులను నిర్వహించడం వల్ల సదరుగనుల్లో ఉద్యోగం చేసుకునే నిరుద్యోగులతో పాటు ఆ ప్రాంతంలో ఉన్న పేదలకు జీవన భృతి కలుగుతుందన్నారు. పూర్తి గిరిజన ప్రాంతంలో ఉన్న మైలారం రాగి గనులను తిరిగి ప్రారంభించే విధంగా మైనింగ్ శాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి సదరు రాగి గనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని వారు ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కమిటీ కో కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, బిజెపి టీచర్ సెల్ కమిటీ అధ్యక్షులు హతిరాం నాయక్,బాలాజీ నాయక్, శంభు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను సంరక్షించుకోవాలి.. ఎఫ్ డి ఓ సుజాత



దుమ్ముగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించేందుకు బాధ్యత తీసుకోవాలని ఫారెస్ట్ డివిజనల్ అధికారి సుజాత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుమ్ముగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆమె సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయి విడిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్‌రేంజ్ అధికారి కమల, డిఆర్ఓ శోభన్ నాయక్,ఎఫ్ఎస్ఓ ఆదినారాయణ, నంద, ఖలీల్ బీట్ ఆఫీసర్లు అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోవైద్య సేవలు అభినందనీయం

### వైద్య వృత్తిని అత్యంత పవిత్రమైనది

### డాక్టర్ మీడియం బాబురావు

### బండారు చంద్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్యులకు ఆత్మీయ సత్కారం...





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలను అందించడం అభినందనీయమని ఈ ప్రాంత ప్రజలకు కనిపించే ప్రత్యక్ష దైవం వైద్యులేనని డాక్టర్ మీడియం బాబురావు అన్నారు.అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బండారు చంద్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక గుప్తా కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వైద్యులకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మీడియం బాబురావు మాట్లాడుతూ కనీస రవాణా సౌకర్యాలు లేని రోజుల్లో కూడా ఏజెన్సీ ప్రాంతానికి సుదీర్ఘ దూరాల నుండి వచ్చి మరి వైద్యాన్ని మొదటి తరం వైద్యులు అందించారని గుర్తు చేశారు. బండారు చంద్రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా సమయంలో నిర్వహించిన ఐసోలేషన్ సెంటర్‌కి ఈ ప్రాంత వైద్యులు నిస్వార్థంగా ఉచిత వైద్య సేవలు అందించి సుమారు 250 మందిని రక్షించారని గుర్తు చేశారు.

### వైద్య వృత్తి అత్యంత గౌరవపదమైనది.....మచ్చ వెంకటేశ్వర్లు..

అన్ని అన్ని వృత్తులోకెల్లా వైద్య వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని రోగి వైద్యులను ప్రత్యక్ష దైవంగా చూస్తారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని అదే సందర్భంలో వైద్య వృత్తిని మానవీయ కోణంలో చూడాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో అందరికీ మెరుగైన వైద్యం అందాలని సిపిఐ ఎం ప్రజాప్రతినిధులు అనేక రూపాలలో కృషి చేశారని కుంజా బుజ్జి సున్నం రాజయ్య మీడియం బాబురావు హయాంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి శరవేగంగా అభివృద్ధి చెందిందని అన్నారు. వైద్యుల దినోత్సవ సందర్భంగా ఈ ప్రాంత వైద్యులను సత్కరించడం గర్వకరం అని మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.

### వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనది..ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఆదిమోహన్రావు

వైద్య వృత్తిని లాభపక్షతో కాకుండా పవిత్రమైన వృత్తిగా భావించి స్వీకరించామని వైద్యులుగా ఈ ప్రాంతంలో ఆదివాసి ప్రజలకు సేవలు అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని డాక్టర్ ఆది మోహన్ రావు అన్నారు. ఇక్కడ పనిచేసే వైద్యులకు రాజకీయ పార్టీలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రముఖులు ప్రతి ఒక్కరు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి సహకారంతోనే స్వేచ్ఛ వాతావరణంలో ఈ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించగలుగుతున్నామని భద్రాచలం వైద్యుల బృందం తరపున ఈ ప్రాంత రాజకీయ పార్టీల కు స్వచ్ఛంద సంస్థలకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని మోహన్ రావు స్పష్టం చేశారు. 24 గంటలు తీరికలేకుండా గడుపుతున్న వైద్యులకు వైద్యుల దినోత్సవ సందర్భంగా గుర్తించి తమ సేవలను అభినందిస్తున్న బండారు చంద్రావు ట్రస్ట్‌కి ఐఎంఏ తరపున అభినందనలు తెలుపుతున్నామని మోహన్‌రావు అన్నారు. అనంతరం మారుతీ పారామెడికల్ నర్సింగ్ కాలేజ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కుంజా బొజ్జి నుండి మీడియం బాబురావు వరకు ఈ ప్రాంతంలో వైద్య రంగం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అదేవిధంగా ప్రస్తుత పరిస్థితులలో భద్రాచలం ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు సిపిఐఎం తరపున సహకరించాలని కోరారు. అనంతరం వైద్యులకు బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి బండారు చంద్రావు ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా జిల్లా ట్రస్టుల కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మచారి, రైతు సంఘం నాయకులు ఎలమంచి వంశీకృష్ణ, ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, జిఎస్ శంకర్రావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, డాక్టర్ పి సోమయ్య, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ నారాయణ, డాక్టర్ కాపుల రవికుమార్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ స్పందన, డాక్టర్ నీరజారెడ్డి, డాక్టర్ సబితా రెడ్డి, డాక్టర్ గీతా పావని, డాక్టర్ పవన్ రెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ వాసవి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సురేష్ కుమార్, డాక్టర్ అజిత్ రెడ్డి, డాక్టర్ సత్యం, డాక్టర్ సంతోష్, డాక్టర్ లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైద్య విధానం ద్వారా శివకు అరుదైన "శాస్త్ర చికిత్స"

### తక్కువ ఖర్చు తక్కువ సమయం తో తగ్గిన గాయాలు

### ప్లాస్మాథెరపీ, మూల కణాల థెరఫీ తో వైద్యం సులభం

### అదునాతన వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ శంకర్ నాయక్




చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుండి జారిపడి శివ ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో, కంటి కండరాల వద్ద బలమైన గాయం కావడంతో వెంటనే బంధువులు మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు 15 రోజుల క్రితం చేర్పించారు. శివ ను పరీక్షించిన డాక్టర్ శంకర్ నాయక్ కంటిపై బలమైన గాయం కావడంతో కంటి పరీక్షల నిమిత్తం ప్రభుత్వ దవఖానకు పంపగా వారు హైదరాబాద్ కు రిఫర్ చేయడం జరిగింది. వారు హైదరాబాదులో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి సంప్రదించగా మూడు లక్షలు ఖర్చు అవుతుందని తెలుపగా, అంత పెట్టే స్తోమత లేక న్యూ లైఫ్ హాస్పిటల్ డాక్టర్ శంకర్ నాయక్‌ను సంప్రదించారు. 15 రోజుల చికిత్స అనంతరం సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధునాతన వైద్యం టెక్నాలజీని ఉపయోగించి ప్లాస్మా థేరఫీ, మూల కణాల థెరఫీ, రోగి రక్తంతో రోగికి (పిఆర్పి) కొలిజన్ పౌడర్ ద్వారా శాస్త్ర చికిత్స చేసి గాయాన్ని తగ్గించే విధంగా ఈ పద్ధతి దోహదపడుతుందని తెలిపారు. ఈ పద్ధతికి మందులు, ఆపరేషన్లు అవసరం లేదని, రోగి యొక్క రక్తంతో వైద్యం అందించి గాయాన్ని తగ్గించవచ్చని వైద్యశాస్త్రంలో ఇది కొత్త పద్ధతి అని తెలియజేశారు. ఈ పద్ధతి ద్వారానే శివ గాయాలను కేవలం మూడు వారాలలో మూడు సిట్టింగ్లలో పి అర్ పి వైద్యం ద్వారా నయం చేసామని తెలిపారు.మనిషి శరీర రక్తం గాయాలను మానిపేందుకు రక్త కణాలు చాలా దోహదపడతాయని బ్యాక్ పెయిన్, మోకాళ్ళ అరుగుదల, పిల్లలు పుట్టకుండా, ఇన్ఫెర్టిలిటీ, పురుషులలో శృంగార సమస్యలు వీటన్నిటికి ప్లాస్మథెరఫీ, మూల కణాల థెరఫీ ఈ పద్దతిలోనే చికిత్సను అందిస్తున్నామని ఇటువంటి వైద్యం హైదరాబాదులలో ఇప్పుడు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొట్టమొదటిసారిగా విద్యానగర్ కాలనీలోని న్యూ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు మాత్రమే అందుబాటులో ఈ వైద్యం ఉందని అన్నారు. పేషెంట్ కు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ శాస్త్ర చికిత్స ద్వారా సులువుగా వైద్యం చేయవచ్చన్నారు. ఈ అధునాతన వైద్యమును డాక్టర్ శంకర్ నాయక్ మూడు సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. ఈ వైద్యం ద్వారా పేషెంట్ కు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు అని అన్నారు. రానున్న రోజుల్లో పూర్తిగా ఇదే వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే ఈరోజు డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.



సూర్య
www.suryaa.com
బుధవారం 02 జూలై 2025

# పూర్తిస్థాయిలో ఎరువుల నిల్వలు

**- రైతులు అధైర్య పడవద్దు, - డీఏవో దనసరి పుల్లయ్య**

**- ఎరువుల సరఫరా పై అసత్యాలు నమ్మవద్దు.**

**- యూరియా వినియోగాన్ని తగ్గించుకోవాలి.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

వ్యవసాయానికి కావలసిన ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు అధైర్య పడవద్దని అనుమానాలు, అపోహలకు గురికావద్దని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య అన్నారు. పెనుబల్లి రైతు వేదిక నందు బుధవారం జిల్లాస్థాయిలో వీడియో కాన్ఫరెన్స్ రైతులతో, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయానికి ఎరువుల సరఫరాపట్ల రైతులతో మాట్లాడి అపోహలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తం వ్యవసాయానికి కావలసిన ఎరువులు ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని అన్నారు. జిల్లాస్థాయిలో 7500 టన్నుల యూరియా అవసరం ఉందని 9 వేల యూరియా నిల్వ ఉందని తెలిపారు. డీఏపీ 3600 టన్నులు, కాంప్లెక్స్ లు 13 వేల టన్నులు, పోటాష్ 1000 టన్నులు, మొత్తం 20 వేల టన్నుల ఎరువులు నిల్వ ఉన్నాయని వివరించారు. రైతులు పంట మార్పిడి వ్యవసాయం చేపట్టాలని సూచించారు. మొక్క దశలు వేయవలసిన మోతాదు మాత్రమే ఎరువులు వినియోగించాలని అధిక మోతాదులో ఎరువులు వినియోగిస్తే ఎరువుల వృధా అవుతుందని తెలిపారు. రైతులు యురియాని అధికంగా వినియోగిస్తున్నారని యూరియా వినియోగాన్ని అన్నారు. కాంప్లెక్స్ ఎరువుల్లో 15 శాతం యూరియా ఉంటుందని మొక్క దశలో సరిపోతుందని అన్నారు. అధిక ఎరువుల వినియోగం భూసారాన్ని తగ్గిస్తుందని తెలిపారు. వ్యవసాయానికి సరిపడా ఎరువులను ప్రభుత్వం నిల్వ ఉంచిందని ఎరువుల సరఫరా పై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. వ్యవసాయం మొత్తానికి ఎరువులను నిల్వ చేసుకునే అవసరం లేదని రైతులకు ఏ నెల వినియోగానికి ఆ నెలలో సరిపడ ఎరువులని సరఫరా చేస్తుందని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. అనంతరం సత్తుపల్లి డివిజన్లోని ఎరువులు పురుగుమందుల షాపు యజమానులు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఎరువులు పురుగుమందు నియంత్ర చట్టాల గురించి అవగాహన కల్పించారు. నానో యూరియా ఉపయోగం, వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి వ్యవసాయ అధికారి ఏవీఎస్ ప్రసాద్ రాజు, విస్తరణ అధికారి నరేష్, టి. లక్ష్మీ భవాని, షర్మిదా ఇతర వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# మనస్థాపనతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**- చికిత్స పొందుతూ మృతి.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



మద్యానికి బానిసై మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం గ్రామానికి చెందిన బొల్లిపోగు శివ (30) మద్యానికి బానిసై ప్రస్థాపానికి గురై మంగళ వారం ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు హుటా హుటిన ఖమ్మంలో ఆసుపత్రికి తరలించారు. బుధ వారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. డ్రైవర్ గా పని చేస్తున్న మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు వున్నారు. మృతుడు సోదరి కూరపాటి వెంకటరమణ ఫిర్యాదు మేరకు వియం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ప్రజల క్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే మట్ట దంపతులు

**- రానున్న వర్ష కాలం లో ప్రజలు ఇబ్బంది పడకూడదు**

**- ఎమ్మెల్యే మట్టా దంపతులు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక మున్సిపల్ పరిధిలోని 18వార్డులో రోడ్లు డ్రైనేజీ సమస్యల సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు వార్డు లొ కాలినడకన తిరుగుతూ ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య నెలకొని ఉందని, మురుగుకాల్వలు సరిగా లేకపోవడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు,వర్షాల సమయంలో వరదనీరు రోడ్లపై పారుతూ తీవ్ర అపరిశుభ్రత నెలకొని ఉండేదని,దీంతో ప్రజలు ఇబ్బంది పడుతుండే వారని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయనున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయుకులు,సత్తుపల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణం,కార్యకర్తలు, సత్తుపల్లి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# మేయర్ స్థానమే లక్ష్యంగా బీసీ లను కలుపుకొని మున్నూరు కాపులు ఎన్నికలను ఎదుర్కోవాలి: ఆర్జేసి కృష్ణ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానమే లక్ష్యం గా మున్నూరు కాపులు మిగతా బీసీ కులాల ను కలుపుకొని ముందుకు సాగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. సంఘం 33వ డివిజన్ ఆత్మీయ సమావేశం స్థానికం గా జరిగింది.ఈ కార్యక్రమం లో కృష్ణ అతిథి గా పాల్గొని మాట్లాడారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపులు మిగతా బీసీ కులాల ను కలుపుకొని ఐక్యం గా ముందుకు సాగాలన్నారు.రాజకీయ పార్టీ లు మున్నూరు కాపులతో పాటు బీసీ కులాల వారికి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని కోరారు.వారికే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.అనంతరం డివిజన్ నూతన కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. నూతన అద్యక్ష కార్యదర్శులు గా మార్తా నరసింహా రావు,అల్లం వీరభద్రం ఎన్నికయ్యారు .ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు గీత వెంకన్న,కొత్తా సీతారాములు, తాళ్లూరి హనుమంతరావు,తోట వీరభద్రం, కస్తూరి లక్ష్మీ నారాయణ,జంగిలి రమణ, గుండెపునేని కమలాకర్,అల్లం శ్రీను,యర్రా అప్పారావు,మాటేటి రవి తదితరులు పాల్గొన్నారు..

# క్షయ రహిత సమాజం దిశగా...

**- మధిరలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు**

**మధిర సూర్య మేజర్ న్యూస్**





క్షయ వ్యాధిని పారదోలడానికి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నది. 'టీబీ ముక్తి భారత్' నినాదంతో ఈ వ్యాధి నుంచి ప్రజలను విముక్తి చేయడానికి వైద్య, ఆరోగ్య శాఖ పలు చర్యలు చేపట్టింది. 100 రోజుల్లో అన్ని ఇళ్లకు వెళ్లి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి వైద్య సిబ్బందిని రంగంలోకి దించారు. దీనిలో భాగంగా మధిర పట్టణంలోని హరిజనవాడ హైస్కూల్ నందు మంగళవారం దెందుకూరు పీహెచ్ సీ వైద్య లు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో టీబీ వ్యాది నివారణ మరియు అవగహన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. టీబీ లక్సణాలు వున్నా అనుమానిత వ్యక్తుల నుండి తేమడా సేకరించి టీ హాబ్ కూ పంపించారు. అదే విధంగా బిపి షుగర్ వున్నా వారికి టీబీ గురించి ముందు గా సంపూర్ణ ము గా అవగాహన పరచి చిరు వ్యాదులు కూ చికిత్స నిర్వహించి తగిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమం పీహెచ్సి ఆరోగ్య సిబ్బంది క్యాంపు ఇంచార్జ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్ శ్రీ వార్డు బాధ్యులు గద్దలప్రకాష్ (నాని )మాధురి అంగన్వాడీ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయంతోనే అధిక దిగుబడి...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**





ఖమ్మం రూరల్ మండలంలో ముత్తగూడెం రైతు వేదిక నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. ప్రస్తుత పరిస్థితుల్లో రసయానికి ఎరువులు తగ్గించుకుంటూ భూసారాన్ని పరిరక్షించుకోవాలని, ప్రకృతి నుంచి లభించే వనరుల ద్వారా వ్యవసాయాన్ని చేయడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ మేలు జరుగుతుందని, సంతులిత ఆహారం ప్రజలకు అందించే వారు అవుతామని, కావున ప్రతి రైతు తమ విస్తీర్ణంలో కొద్ది మేర ప్రకృతి వ్యవసాయ విధానం అవలంబించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు బి. సరిత పేర్కొన్నారు. పచ్చిరొట్ట పంటలు వేయడం వల్ల చెరువు మట్టి తోలడం ద్వారా భూమి నందు సేంద్రియ ద్వారా పెంపొందించుకోవాలని తెలియజేశారు. అభ్యుదయ రైతు అనుమల రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం యొక్క అవశ్యకతను వివరించడం జరిగినది. సస్యరక్షణ కోసం వివిధ కాషాయలైనా బీజామృతం, జీవమృతం, బ్రహ్మాస్త్రం, నీమాస్త్రం, తయారీ విధానాలను రైతులకు వివరించడం జరిగినది. రైతులు స్వయంగా వర్మీ కంపోస్ట్ తయారి చేసుకొని తమ పంట పొలాల్లో వినియోగించుకోవాలని రామ్ రెడ్డి కోరడం జరిగినది. వివిధ తెగులు సమస్యను తాను సేంద్రియ వ్యవసాయంలో అధిగమించిన తీరులో పాటు, తను అనుభవాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి జె.ఉమా నాగేష్, వ్యవసాయ విస్తరణధికారులు వంశి, ఆదర్శ్, తోపాటు రైతులు పాల్గొనడం జరిగింది.

## చీకట్లు అలుముకున్న జాతులలో వెలుగులు నింపిన మహాత్ముడు జ్యోతిరావు పూలే

**– మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలు బహుకరణ.**
**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ .**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లోని బీసీ ఉద్యోగస్తులకు వారి కార్యాలయలకు వెళ్లి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలను బహుకరించారు.అనంతరం బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతుమహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సంఘ సంస్కర్త, తత్వవేత్త, సామాజిక ఉద్యమకర్త, అని ఆయన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావు పూలే స్త్రీ విద్య, అంటరానితనం నిర్మూలన, కుల వ్యవస్థ కు వ్యతిరేక ఉద్యమాలకు ఆయన కృషి ఎనలేనిది అని ఆయన అన్నారు. స్త్రీ విద్య వల్ల ఆనాటి సమాజంలో అణగారిన వర్గాల విద్యకు ఎంతో దోహదపడ్డాయిని భారతదేశంలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం పాఠశాలలు స్థాపించటటమే కాకుండా సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం కోసం పోరాడారని గులాం గిరి అనే పుస్తకాన్ని రాసి ఆనాడు ఎంతోమందిని చైతన్యపరిచి మొత్తం మీద జ్యోతిరావు పూలే సమాజంలో మార్పు తీసుకురావటానికి ఎంతో కృషి చేశారు. ఆయన కృషి ఫలితంగానే నేటి సమాజంలో ఎన్నో సామాజిక మార్పులు చోటు చేసుకున్నాయి అని శ్రీనివాస్ ఆ మహనీయుడి సేవలను కొనియాడారు. బానిసత్వం, అంటరానితనం అనేక మూఢనమ్మకాలతో చీకట్లు అలుముకున్న జాతులలో వెలుగులు నింపిన మహాత్ముడు ఈ దేశంలో ఒక్కడే అని అతనే మహాత్మ జ్యోతిరావు పూలే కాబట్టి ఆ మహనీయుని జయంతి లోపు జిల్లా లో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూలే చిత్రపటాలు ఉండే విధంగా నేటి నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో అందించడం జరుగుతుంది అని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను, రసూల్, డి ఎన్ వి చారి, సాయి శ్రీను, వెంకటాచారి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీనియర్ ఇన్స్పెక్టర్ పదవి విరమణ



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి సింగరేణి జే.వి. ఆ.ర్ ఓ.సి లో సెక్యూరిటీ సీనియర్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన అజ ముద్దీన్ సర్వీస్ పూర్తి కావడంతో సోమవారం పదవి విరమణ చేశారు . ఈ కార్యక్రమాన్ని సింగరేణి అధికారులు సహ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న యూనిఫాం సర్వీసులో అజముద్దీన్ లాంటి వ్యక్తులు ఉండడం గర్వకారణమని సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఆయన కనపర్చిన ప్రతిభ వెలకట్టలేనిదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.ఎమ్ బి.రాజేశ్వరరావు, జి.కళ్యాణ్ రామ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ దేవదాసు, యూనియన్ నాయకులు నరసింహారావు, రామారావు జమేదార్ లు బందెల విజయేందర్, మల్లేష్, సీనియర్ సెక్యూరిటీ రవీందర్ రెడ్డి, కనకయ్య, జోసెఫ్, బానోతు బాలకృష్ణ, సూర.సురేష్ , బాజిత్, మోహన్ రావు, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలు బహూకరణ

### –జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు



**కల్లూరు సూర్య న్యూస్ జూలై 1 :**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణం లోని బీసీ ఉద్యోగస్తులకు వారి కార్యాలయలకు వెళ్లి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్ర పటాలను బహుకరించారు అనంతరం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతీయ సంఘ సంస్కర్త తత్వవేత్త, సామాజిక ఉద్యమకర్త, అని ఆయన 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన జ్యోతిరావు పూలే స్త్రీ విద్య, అంటరానితనం నిర్మూలన కుల వ్యవస్థ కు వ్యతిరేక ఉద్యమాలకు ఆయన కృషి ఎనలేనిది అని ఆయన అన్నారు. స్త్రీ విద్య వల్ల ఆనాటి సమాజంలో అణగారిన వర్గాల విద్యకు ఎంతో దోహదపడ్డాయిని భారతదేశంలో మొట్టమొదటిసారిగా బాలికల కోసం పాఠశాలలు స్థాపించటటమే కాకుండా సత్యశోధక సమాజాన్ని స్థాపించి కుల వివక్షకు వ్యతిరేకంగా సామాజిక సమానత్వం కోసం పోరాడారని గులాం గిరి అనే పుస్తకాన్ని రాసి ఆనాడు ఎంతోమందిని చైతన్యపరిచి మొత్తం మీద జ్యోతిరావు పూలే సమాజంలో మార్పు తీసుకురావటానికి ఎంతో కృషి చేశారు. ఆయన కృషి ఫలితంగానే నేటి సమాజంలో ఎన్నో సామాజిక మార్పులు చోటు చేసుకున్నాయి అని శ్రీనివాస్ ఆ మహనీయుడి సేవలను కొనియాడారు బానిసత్వం అంటరానితనం అనేక మూఢనమ్మకాలతో చీకట్లు అలుముకున్న జాతులలో వెలుగులు నింపిన మహాత్ముడు ఈ దేశంలో ఒక్కడే అని అతనే మహాత్మ జ్యోతిరావు పూలే కాబట్టి ఆ మహనీయుని జయంతి లోపు జిల్లా లో ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పూలే చిత్రపటాలు ఉండే విధంగా నేటి నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాల్లో అందించడం జరుగుతుందిలి అని శ్రీనివాస్ తెలిపారుఈ కార్యక్రమం లోఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెలి శ్రీనివాస్ యన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్ మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి టోపీ శ్రీను రసూల్ డి యన్ వీ చారి సాయి శ్రీను వెంకటాచారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భాస్వరం కరిగించు బ్యాక్టీరియాపై రైతులకు అవగాహన కల్పించిన ఏవో





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో భాస్వరం కరిగించే బ్యాక్టీరియపై కూసుమంచి ఏవో రామడుగు వాణి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. భాస్వరం కరిగించు బ్యాక్టీరియా వినియోగించడం ద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటు స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఆమె రైతులతో మాట్లాడుతూ ఈ పి.ఎస్.బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని అన్నారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశు వుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్.బి ద్రావణాన్ని లేదా ఒక కేజీ పీ.ఎస్.బి పొడిని కలిపి చల్లుకోవాలని సూచించారు. నానో యూరియా యొక్క ఉపయోగాలు మరియు వాడే విధానాన్ని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రవీందర్, ప్రియాంక , సౌమ్య మరియు రైతులు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, బానోతు సత్యం, బండ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో" వైద్యులకు" సన్మానం



**వైరా సూర్య మేజర్ న్యూస్:–**
వైద్యో నారాయణ హరి అనే నానుడికి నిదర్శనంగా కనిపించే దేవుళ్లే మనకి వైద్యులని వైరా ప్రభుత్వ ఆసుపత్రి యందు వైద్యులకు వాసవి క్లబ్ వైభవం వైరా వారి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సభ్యులు మాట్లాడినారు వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రి నందు కేక్ కటింగ్ చేసిన అనంతరం వైద్యులు డాక్టర్ బి వెంకటేశ్వరరావు, డాక్టర్ బాలు, డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ విజయ్ కృష్ణ మరియు వైరాలోని ఆర్యవైశ్య వైద్యులను డాక్టర్ నీల సతీష్ డాక్టర్ ఆశాజ్యోతి డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి గార్లను ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు పెనుగొండ ఉపేంద్రరావు, గ్రంధి ప్రవీణ్, వాసవియన్స్ అనుమోలు భాస్కరరావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి నాగి, తాడికొండ రాము, బండారు కృష్ణారావు, కొణతం రాజారావు, ఆసుపత్రి సిబ్బంది సూపర్వైజర్ అనంత రాములు ఆశ సిబ్బంది తదితరులు పాల్గొనినారు.

## కట్టకృష్ణార్జునరావుకి సన్మానం



**వైరా సూర్య మేజర్ న్యూస్:**
వైరా నాయి బ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం కాంగ్రెస్ అనుబంధం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ శ్రీనివాస్ మరియు రాష్ట్ర గౌరవ సలహాదారులు కుదురుపాక శ్రీహరి ఆధ్వర్యంలో మంగళవారం వైరా మండల కమ్మ జన సేవా సమితి మరియు కమ్మ వారి కళ్యాణ మండప అధ్యక్షులుగా ఎన్నికైన కట్ట కృష్ణార్జున రావు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోఆ సంఘ వైరా మండల అధ్యక్షులు ఉప్పె వెంకటేష్ వైరా పట్టణ అధ్యక్షులు కేతవరపు నారాయణరావు కార్యదర్శి మంచి కంటి అప్పారావు సంఘ సభ్యులు శ్రీకాకుళం శ్రీరంగం, పాలపాటి వేణు, కుదురుపాక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా



**వైరా సూర్య మేజర్ న్యూస్:**
వైరా లోని శాంతినగర్ లో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నందు శ్రీ వాసవి నటరాజ భక్త బృందం వారిచే మంగళవారం హనుమాన్ చాలీసా నిర్వహించారు భక్తులు ఆషాడ శుక్ల షష్టి నందు ఉదయం 9 గంటల నుండి భక్తులు పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థ ప్రసాదం స్వీకరించారు అనంతరం దేవాలయం పూజారి రాము భక్తుల గోత్రనామాలతో పూజలు నిర్వహించారు అనంతరం హనుమాన్ చాలీసా నిర్వహించిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ వి బికియా ఆర్కుడు టి రాము స్వామి పాల్గొన్నారు.

# వైద్యులారా వందనం... త్రివేణి పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

ఈరోజు నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. బిదన్ చంద్ర రాయ్‌చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాబిశెట్టి హాస్పిటల్ కి చెందిన డాక్టర్ జాబిశెట్టి గౌతమ్, ఆర్థో స్పెషలిస్ట్ ని మరియు సాయిరాం హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ జంగాల, గ్యాస్ట్రో ఎంట్రోలాజిస్ట్ ని త్రివేణి యాజమాన్యం మరియు విద్యార్థులు కలిసి స్వీట్స్ ఇచ్చి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియచేసారు. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ మనకి ఏదైనా సమస్య వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్తాం.. ప్రతి ప్రొఫెషన్‌కి ఓ టైమ్ అంటూ ఉంటుంది. కానీ, కొన్నింటికి అసలు టైమింగ్స్ ఉండవు. మనకి ఆరోగ్య సమస్యలు ఎప్పుడు ఎదురైతే అప్పుడు వెళ్తాం. అలాంటప్పుడు డాక్టర్స్ ప్రాణాలు కాపాడతారు. నిజానికి అంత కంటే ఎక్కువే చేస్తారు. వాళ్ళు పేషెంట్ మానసికస్థితిని బట్టి వ్యవహరిస్తారు. పేషెంట్ కి బాధ కలుగకుండా చేసే చికిత్సపై దృష్టి పెడతారు. రోగి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ ఒకరికి నయం చేయలేని వ్యాధి వస్తే వారు తమ మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు కృషి చేస్తారు. అలాంటి డాక్టర్స్ కి డాక్టర్స్ డే రోజున మన కృతజ్ఞతలు తెలుపుకుందాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ



మానవ జీవితం అనేకమైన అనారోగ్య సమస్యల వలయంలో చిక్కుకుని సతమతమవుతున్నప్పుడు ఆ శారీరక రుగ్మతలను తగ్గించి మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులకు మనమందరం ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని, మన ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులే మన పాలిటి దైవాలుగా వారిని గౌరవించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ డాక్టర్ల వేషధారణ లో రకరకాల వైద్య పరికరాలను ప్రదర్శిస్తూ వాటి ఆవశ్యకతను తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేగుల తండాలో డ్రైనేజీ నిర్మించాలి...సీపీఎం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ఖమ్మం రూరల్ మండలంలోని కాచి రాజుగూడెం పంచాయతీ పరిధిలోని రేగులతండా గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని,చిన్న వర్షానికి రోడ్డుపై బురద నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల నాయకులు పొన్నం వెంకటరమణ అన్నారు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రేగుల తండాలో రోడ్లన్నీ బురదమయమయి దుర్వాసన వస్తున్నదని సీపీఎం బృందం ఆధ్వర్యంలో మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా



పొన్నం వెంకటరమణ మాట్లాడుతూ...రాష్ట్రమంత్రి పొంగులేటి నియోజకవర్గంలో గిరిజన తండాలపై వివక్ష చూపెట్టడం దారుణం అన్నారు .మంత్రి స్పందించి తక్షణమే డ్రైనేజీ నిర్మించి తండాలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని కోరారు.రేగుల తండ గ్రామంలో డ్రైనేజీ నిర్మించాలని సంతకాలు సేకరించి గ్రామపంచాయతీ కార్యదర్శి సునీతకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పొన్నం భాస్కరరావు, బాణోత్ భద్రు,పొన్నం మురళి,చాంద్ పాషా,మేడబోయిన రామనాథం, ధరావత్ హుస్సేన్,గుగులోత్ శ్రీను,ధరావత్ శంకర్,భాస్కర్ పాల్గొన్నారు.

# సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేక స్థానం

**-జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు**
**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు**

వైరా సూర్య మేజర్ న్యూస్::-

సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేకమైన స్థానం ఉందని జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు వైరా లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లగడపాటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ సమాజంలో డాక్టర్ వృత్తి ప్రజలకు దైవంతో సమానమని చెప్పారు సమాజంలో వైద్య వృత్తికున్న ప్రాధాన్యత ఇతర వృత్తులకు లేదని వైద్య నారాయణ హరి అన్నట్లుగా వైద్యులు రోగులు పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు సామాజిక దృక్పథంతో వైద్యులు రోగులకు సేవలందించాలని కోరారు. వైరా కి చెందిన ప్రముఖ వైద్యులు మురళీకృష్ణ హాస్పిటల్ చైర్మన్ ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ పీఎంజేఎఫ్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతులను సీనియర్ వైద్యులు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి కవిత దంపతులను సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి డాక్టర్ నీలా సతీష్ కుమార్ ఆశాజ్యోతి దంపతులను మరియు డాక్టర్ పెంట్యాల భాస్కరరావు డాక్టర్ మోహన్ రావు శారద



నర్సింగ్ హోమ్ చైర్మన్ డాక్టర్ దారెల్లి కోటయ్య డెంటిస్ట్ డాక్టర్ దారెల్లి హరిత లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఆప్తాల మీస్ట్ ఉండు శ్యాంబాబు డాక్టర్ రవిచంద్ర లను లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం మరియు గాట్ టీం లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు జిల్లా రీజియన్ 5 సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు జిల్లా ఉమెన్స్ సెలబ్రేషన్స్ కోఆర్డినేటర్ ఉండ్రు వరలక్ష్మి లైసెన్ విత్ హాస్పిటల్స్ కోఆర్డినేటర్ నూకల శ్రీనివాసరావు క్లబ్ వైస్ ప్రెసిడెంట్ టు ఏపూరి రాజారావు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ గాట్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ కొల్ల రాంబాబు లయన్స్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ కట్ల సురేష్ అబ్బూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో చిన్నారులు వైద్యులైన వేళ

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్





స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు వైద్యుల వేషధారణలో పలు రకాల వైద్య సేవలు అందిస్తూ అందరిని ఆకట్టుకున్నారు. వైద్యశాలలో డాక్టర్లు నిర్వహించే వివిధ రకాల వైద్య పరీక్షల నమూనాలను చిన్నారులు ప్రదర్శించారు. థర్మామీటర్ తో జ్వరం పరీక్షించడం, ముక్కు, చెవులను, నాడీని పరీక్షించి వైద్య సలహాలు ఇవ్వడం , ఆపరేషన్ థియేటర్లో వైద్యులు నిర్వహించే నమూనా పరీక్షలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ వైద్యులు ఆరోగ్యాన్ని ప్రసాదించి ప్రాణాలను రక్షిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో తాము ఇబ్బందులు పడుతూనే వేలాదిమంది రోగులను రక్షించి ప్రాణదాతలయ్యారని తెలిపారు. మనదేశ ప్రాచీన చరిత్రలో ప్రముఖ ఆయుర్వేద నిపుణులు ధన్వంతరి మొదలుకొని ప్రస్తుతం అత్యాధునిక వైద్యుల వరకు మన దేశ వైద్య కీర్తిని చాటి చెప్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫార్మా కార్మికుల మరణాలకు కారణమైన వారిని తీవ్రంగా శిక్షించాలి

**- టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్**

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

ఉమ్మడి రాష్ట్రంలో కానీ, తెలంగాణలో కానీ ఎప్పుడు జరగని తీవ్రస్థాయిలో సిగాచి ఫార్మా మరణ హోమం జరిగింది. ఈ మారణ హోమాన్ని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మరణాల సంఖ్య పెరుగుతున్న ఇప్పటివరకు మరణించిన కార్మికులకు జోహార్లు తెలియజేస్తున్నామన్నారు . ఈ మారణాలకు కారణమైన ఫార్మా యాజమాన్యం ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రమాదాలు మరణాలు జరిగినప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులు సందర్శించి హామీలు ఇవ్వటం పరిపాటిగా మారిందన్నారు. తర్వాత యధాత స్థితిని కొనసాగించడం చేస్తుంది ఇది సరైన వ్యవహారం కాదని స్పష్టం చేస్తున్నామన్నారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయ న్నారు. పోరాడి సాధించుకున్న



చట్టాలను యజమానులకు అనుకూలంగా మారు రిస్తూ, లేబర్ అధికారులకు అధికారాలు లేకుండా చేయడానికి ఖండించారు 29 చట్టాలను మార్చి 4 కోడలుగా మార్చిన దాంట్లో కార్మికుల భద్రత మారిపోయిందన్నారు. కార్మికుడి భద్రత పరిశ్రమల్లో తనిఖీలు లేకుండా చేశారన్నారు.

కార్మిక అధికారులు తగినంత లేకుండా చేయటం అధికారాలు మృగ్యం కావడంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయన్నారు. 2020 నుండి ప్రతి సంవత్సరం 50 మందికి పైగా మరణం, వందలాదిమంది క్షతగాత్రులు అవుతున్న ప్రభుత్వం తాత్కాలిక చర్యలకు పూనుకోవటం తర్వాత వదిలేయటం జరుగుతుందన్నారు. కుటుంబాలను ప్రభుత్వం యాజమాన్యం పూర్తిగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాల్లో మాదిరిగా మన దేశంలో కూడా కట్టుదిట్ట చర్యలు, చట్టం ఉండాలని వారు కోరారు.

# పొంగులేటి క్యాంపు కార్యాలయంలో టిజి ఓబిసి వైస్ చైర్మన్ హారిక నాయుడు పుట్టినరోజు వేడుకలు

ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ జులై 01



ఖమ్మం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నా పుట్టినరోజు సందర్భంగా ఆశీస్సులు, శుభాకాంక్షలు తెలియజేసిన నా సోదరులు , సోదరీమనులు , బంధువులు, మిత్రులు ప్రతిఒకరికి వారందరికీ..అలాగే పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన నా వారందరికీ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు. నా ప్రతి అడుగులో నాకు తోడుగా ఉండి, నన్ను నడిపిస్తూ వెలకట్టలేని అభిమానాన్ని చూపిస్తున్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది అని ఆమె అన్నారు

సూర్య
www.suryaa.com
బుధవారం 02 జూలై 2025

# ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు**
**-వైద్య రంగంలో ఖమ్మం జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సంయుక్తంగా కృషి చేయాలి**
**-జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం సూర్య బ్యూరో జూలై -01:**

ఆరోగ్యం బాగా ఉంటే వంద సమస్యలైనా పరిష్కరించవచ్చని, అనారోగ్యంతో ఉంటే అదే పెద్ద సమస్యగా తయారు అవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పవిత్రమైన వైద్య వృత్తి చేస్తూ నేడు మనం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. చిన్నతనం నుంచి చాలా మంది పిల్లలకు డాక్టర్ కావాలని ఆశ ఉంటుందని అన్నారు. మనకు ఆరోగ్యం బాగుంటే బయట వంద సమస్యలు కనిపిస్తాయని, అదే అనారోగ్యంగా ఉంటే ఆ ఒక్కటే పెద్ద సమస్య అవుతుందని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటే కనపడే బయటి వంద సమస్యలను కూడా మనం పరిష్కరించు కోవచ్చని అన్నారు. ఆరోగ్యంగా లేకుండా ఎన్ని ఆస్తులు ఉన్నా వృధా మాత్రమేనని అన్నారు. అటువంటి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలనే ఉద్దేశ్యంతో వైద్యులు తీవ్రమైన ఒత్తిడిలో సైతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించిన సమయంలో ఆ దేవుడి రూపంలో వైద్యుడు మనకి నయం చేసి పునర్జన్మ కల్పిస్తారని అన్నారు. రోగుల పట్ల మరింత





మానవతా దృక్పథంతో మనమంతా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం నుంచి వైద్యులకు వంద శాతం అవసరమైన మద్దతు అందిస్తామని, ప్రతి ఒక్కరూ సంయుక్తంగా పనిచేసి ఖమ్మం జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని, పేదలందరికీ మంచి వైద్యం అందాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం వైద్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేసి సీనియర్ వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించు కుంటున్నామని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసినప్పటికీ 24 గంటల పాటు రోగులకు మెరుగైన చికిత్స అందించాలని తపించేవారని, ఆ స్ఫూర్తితో మనమంతా పనిచేయాలని తెలిపారు.ఖమ్మం జిల్లాలో వైద్యులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. సాధారణ ప్రసవాలు పెంచుతూ సిజెరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రస్తుతం కృషి చేస్తున్నామని అన్నారు. టీబీ నియంత్రణలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు లభించిందని అన్నారు.ఆరోగ్యమే మహా భాగ్యమని, కలెక్టర్ అధ్యక్షతన ఖమ్మం జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని, ప్రస్తుతం సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు కూడా ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్.





డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ కరోనా, వరదల సమయంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని వైద్యులు కలిసి అద్భుతంగా పనిచేశారని అన్నారు. వ్యాధిని ట్రీట్ చేయడం కంటే వ్యాధి రాకుండా నివారించడం చాలా ఉత్తమమని అన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డాక్టర్ కృపా ఉషశ్రీ, ఐ.ఎం.ఏ. ప్రెసిడెంట్ డాక్టర్ నారాయణ రావు, సెక్రటరీ జగదీష్, డాక్టర్ లు డాక్టర్ బి. శ్రీనివాస్ రావు, చందు నాయక్, వెంకటరమణ, బెజవాడ సైదులు, బిందు శ్రీరామారావు, మోతియా, తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రచ్చ శ్రవణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ రత్న మనోహర్, సంబంధిత పిహెచ్సి,యూపీఎస్సీ వైద్యాధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# జీతాలు లేక పంచాయతీ కార్మికులు వెలవెల....

**-ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన... , -పంచాయతీ అధికారికి వినతిపత్రం....**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ నిధులు విడుదల చేయడంలో అలసత్వం వహించడంతో పంచాయతీల నిర్వహణ కుంటుబడింది. పంచాయతీల నిధులు లేకపోయేసరికి అభివృద్ధి, మౌలిక వసతుల ఏర్పాటులో విఫలంతోపాటు కార్మికులకు జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేకాడితే కానీ డొక్కాడని జీవితాలు, మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో కుటుంబ పోషణలో పూట గడవడం కోసం ఎన్నో తంతాలు పడుతూ దుర్భర జీవితం అనుభవిస్తున్నారు. పంచాయతీ కార్మికులు జీతాలు సక్రమంగా అందకపోవడంతో ఉద్యోగ విరమణ చేసి ప్రత్యామ్నాయంగా రోజువారి కూలీలుగా మారుతున్నారు. వర్షాకాలం దృశ్య గ్రామాల్లో దోమల నివారణ చర్యలలో భాగంగా చేపట్టాల్సి పనులకు నిధులు ఆటంకంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో మొహం చాటు వేసే పరిస్థితి ఏర్పడింది. గ్రామాల్లో వీధిలైట్లు వెలగక నెలలు గడుస్తున్నాయి, పారిశుధ్యంలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ చల్లగా సంవత్సరం అవ్వడం గమనార్హం. ఏజెన్సీ గ్రామాల్లో పారిశుధ్యం లోపించి విష జ్వరాలు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీల ప్రజల ఆరోగ్య దృశ్యా పారిశుధ్య పనులపై దృష్టి సారించాలని ప్రజల కోరుతున్నారు.

**-కార్మికుల నిరసన- పంచాయతీ అధికారికి వినతిపత్రం:-**

మండలంలోని పది పంచాయతీ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు మూడు నెలలుగా జీతాలు రాక ఇక్కట్లు పడుతున్నామని మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల పంచాయతీ అధికారి షేక్ షాబ్నా కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలని, వారి







జీతాలు 18 వేలకు పెంచాలని, జీవో నెంబర్ 51 నీ రద్దు చేయాలని, కార్మికులతో అదనపు పనులు చేయించవద్దని డిమాండ్ చేస్తూ వినతిపత్రంలో పేర్కొని అందజేశారు..

**-కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి కుంటుబడింది.**
**బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు- వేముల హరీష్..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన చేపట్టిన తర్వాతే గ్రామపంచాయతీల అభివృద్ధి కుంటూ పడిందని, గత బిఆర్ఎస్ పాలనలో పంచాయతీ లలో నిధులు పుష్కలగా ఉండేవని, కార్మికులకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు ఇచ్చేవారని, పారిశుధ్యం, అభివృద్ధి పనులు చక చకా జరిగేవని, ఇప్పుడు ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉండటం శోచనీయమన్నారు.

# వైద్యుల సేవలు వెలకట్టలేనివి...

**-మండల విద్యా వనరుల శాఖ అధికారి ఆనంద్ కుమార్.**

**-పిహెచ్సి వైద్యాధికారికి సన్మానం**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యులు పునర్జన్మనిస్తారని, వారి సేవలు వెలకట్టలేనివని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్క రించుకొని మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారి ప్రియాంకను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా వనరుల శాఖ అధికారి పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి సి రాయ్ జయంతి సందర్భంగా జాతీయ డాక్టర్ల దినోత్సవం జరుపుకుంటున్నా మన్నారు. ప్రాణాలను కాపాడే ప్రత్యక్ష దైవాలని, కరోన కాలంలో వైద్యుల సేవలు త్యాగపూర్తమైనవని కొనియాడారు. ప్రజారోగ్యం కోసం వారు చేసే కృషి మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.



# గౌతమ్ బుద్ధ సేవా సంస్థ సభ్యుడు అజీమ్, అబ్బులను సన్మానించిన వాసవి క్లబ్..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -** కరోనా మహమ్మారి బారినపడి మృత్యువాత పడిన ఎన్నో మృతదేహాలకు స్వచ్ఛందంగా దహన సంస్కారాలను నిర్వహించి మండల ప్రజల మన్ననలు పొందిన గౌతమ్ బుద్ధ సేవా సంస్థ సభ్యులు అజీమ్, పాలడుగుల అబ్బులను డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం వాసవి క్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ కరోనా నాటినుండి నేటి వరకు దహన సంస్కారాలు నిర్వహించలేని కుటుంబాలకు మేమున్నామంటూ ఎన్నో నిరుపేద మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించి తమ సేవలను ప్రజల ముందు ఉంచుతున్న గౌతమ బుద్ధ సేవా సంస్థ సభ్యులు అభినందనీయులన్నారు. వారి సేవలను ప్రజలు మర్చిపోరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 02 జూలై 2025

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

## -ప్రధానోపాధ్యాయుడిపై శాఖపరమైన చర్యలకు ఆదేశం





బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని జానకీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులను, వంట గదులను సందర్శించారు. పాఠశాలలోని మౌలిక సదుపాయాలు,విద్యాబోధన తీరుతెన్నులపై ఆరా తీశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో సంభాషించి వారి విద్యాభ్యాసం, పాఠశాల సౌకర్యాలు ఎలా ఉన్నాయో, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్ అందుతున్నాయో లేదో అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువుల ద్వారా ఏ ఉద్యోగాల్లో స్థిరపడతారో వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని భోజనం నిర్వాహకులకు సూచించారు. అదనపు కలెక్టర్ పాఠశాలలోని స్పోర్ట్స్ మెటీరియల్ కు సంబంధించిన గదిని చూపించాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ కుమార్ ను అడుగగా తాళాలు లేవని పొంతన లేని సమాధానాలు చెప్పడంతో అసహనం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారితో చరవాణిలో మాట్లాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలోని పరిశుభ్రతను గమనించి పారిశుద్ధ్య విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆమె వెంట మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య వున్నారు.

# పేద విద్యార్థుల పట్ల దాతృత్వం చాటుకున్న మహిళా ఎస్సై డి హరిత



కల్లూరు సూర్య న్యూస్ జూలై 1 : స్ఫూర్తి ఫౌండేషన్ మొదలు పెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం లో భాగంగా మంగళవారం స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయం కి వచ్చి 100 నోటు పుస్తకాలు 100 పెన్సిల్స్ రబ్బర్లు షార్ప్నర్స్ బలపాలు పెట్టెలు లు నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు అందించమని హరిత ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించటం జరిగింది అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని ఇంత తక్కువ సమయంలో ఇంత మంది ఉన్నత చదువులు చదివే (డాక్టర్స్, యన్ ఐ టి ఐ ఐ టి ఇంజనీర్లు, నర్సింగ్) నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేయటం చాలా గొప్ప విషయంమని ఇట్టి సహాయాన్ని అందిస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీవ్యాల్ కి, యన్ ఆర్ ఐ ధాతలకు ప్రతినిధి వరకా రామారావు కి, వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. ఒక విద్యార్థి చదువులో ముందుకు వెళ్ళటానికి ఒక పుస్తకం, ఒక పెన్ను ఇందనంలా ఉపయోగపడుతుంది కనుక ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం లో భాగంగా నా వంతు చిరు సహాయంగా నోటు పుస్తకాలను అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని ఆమె తెలిపారు అందులో భాగంగా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు తన స్ఫూర్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులతో కలిసి ఎస్సై డి హరిత కు బహుమతిగా ఒక మొక్కను అందజేశారు కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు సతీమణి సీతారత్నకుమారి దంపతులు వాలంటీర్లు ఉబ్బన బాబురావు జల్ది రామకృష్ణ, గంపల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కళాకారుడు ఉయ్యూరు మోహన్ రావుకన్నుమూత

## -అరుణపతాకం ఉంచి నివాళులర్పించిన సిపిఎం





వైరాసూర్యమేజర్ న్యూస్::- అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య, అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర బుర్ర కథలు, పేద రైతు నాటకం ప్రదర్శించిన ఉయ్యూరు మోహన్ రావు వయసు 90 సంవత్సరాల వైరా మండలం సిరిపురం గ్రామం లో తన గృహంలో గత పన్నెండు సంవత్సరాల నుంచి అనారోగ్యం తో ఉంటు సోమవారం రాత్రి మరణించారు, ఉయ్యూరు మోహన్ రావు మృతదేహం పై అరుణ పతాకం ఉంచి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం గ్రామ కార్యదర్శి నల్లమల కోటేశ్వరరావు, మాజీ కార్యదర్శి చింత నిప్పు చంద్రరావు.ఈ సందర్భంగా బొంతు రాంబాబు, బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టిన జీతం చేస్తు కూడా రాత్రి సమయంలో అనేక గ్రామాల్లో తన సోదరుడు ఉయ్యూరు బాబురావు, గంగినేని గురుమూర్తి, వాసిరెడ్డి నాగేశ్వరరావు, గాలి సాంబశివరావు,ఈదర సత్యం మరికొందరు తో కలిసి ప్రజా చైతన్య కళారూపాలు ప్రదర్శనలు నిర్వహించి కమ్యూనిస్టు ఉద్యమం విస్తరణ కు తోడ్పాటు అందించారు అని అన్నారు , అనేక నిర్బంధాలు మధ్య తన జీవితం ఎర్రజెండా తో కొనసాగించారు అని అన్నారు. నివాళి అర్పించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్లు మా చ్చా నరసింహారావు, పరుచూరి రామారావు, సిపిఎం నాయకులు గుంట్టిపల్లి రమేష్,హరి వెంకటేశ్వర రావు, హరి అప్పారావు, ఉయ్యూరు బాబురావు తదితరులు ఉన్నారు

# గులాబీ పార్టీలోకి చేరికలు



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో సోమవారం రాత్రి మడుపల్లి వెంకటేశ్వర్లు, మడుపల్లి కృష్ణ, మడుపల్లి చిన్నబ్బాయి, వెంకటరాములు కు సంబంధించిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వదిలి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ఆ పార్టీ మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీంద్ర, గ్రామ అధ్యక్షుడు వంగల కృష్ణ, చెరుకూరి జనార్ధన్ రావు ల సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్ పార్టీలో నూతనంగా చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో చెక్కుల పంపిణీ

## -రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం, -వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ రాష్ట్రంలో సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు.మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంగళవారం స్థానిక మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అనేక మందికి ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు.ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మాణాలను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు,కొర్లకుంట్ల నాగేశ్వరరావు,నెల్లూరి భద్రయ్య,బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు,జెర్రిపోతుల సత్యనారాయణ,లక్కం ఏడుకొండలు,కడియాల నరేష్,మేకల వెంకటేశ్వర్లు కొమ్మినేని పుష్పావతి, గరిడేపల్లి రామారావు,ఈఊరి శ్రీనివాస్ రెడ్డి,అడపాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజున ఆదరణ సేవ ఫౌండేషన్ అన్నదానం





మధిర, సూర్య మేజర్ న్యూస్: మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లోగాల ఆదరణ సేవ ఫౌండేషన్ లో పరిమి వెంకట్రావు రత్నకుమారి ల ముద్దుల మనవరాలు పరిమి క్రాంతి కుమార్ శిరీష ల కుమార్తె చిరంజీవి పరిమి వేద సంయుక్త పుట్టినరోజు సందర్భంగా మంగళవారం వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు పంచి అన్నదాన చేశారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి చిరంజీవి పరిమి వేద సంయుక్త కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఆనందంగా ఉండాలని భగవంతుని కోరారు. భోజనం అందజేసిన పరిమి వేద సంయుక్త కుటుంబ సభ్యులకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎవరైనా అన్నదానం కార్యక్రమం నిర్వహించాలానుకొనేవారు మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 సంప్రదించగలరు.

సూర్య
www.suryaa.com

బుధవారం 02 జూలై 2025

# సిపిఐ వందేండ్ల ఒరవడితో ప్రజా పోరాటాలు...

**- ఖమ్మంరూరల్, ఏదులాపురం మున్సిపాలిటీలో అన్ని గ్రామాల్లో శాఖల ఏర్పాటు**
**- యువ నాయకత్వానికి పార్టీ బాధ్యతలు అప్పగించేలా ప్రణాళికలు, - విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కమిటీ నిర్ణయం**




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

వందేండ్ల సిపిఐ పార్టీ చరిత్రకు వన్నెతెచ్చేలా...నూతన ఒరవడితో ప్రజా పోరాటాలకు నాంది పలకబోతున్నట్టు సిపిఐ ఖమ్మం రూరల్ మండలం, ఎదులాపురం మున్సిపాలిటీ ఉమ్మడి కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ తెలిపారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల దండి రంగారావు నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మండలం మహాసభలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు... 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సిపిఐ సాధించిన హక్కులు , పోరాటాలు ఈనాటి తరానికి తెలియజేస్తూ ఇంటింటా... వాడ వాడ ప్రచారం చేయబోతున్నట్లు వివరించారు . అలాగే పదివేల కుటుంబాలకు తక్కువ కాకుండా పార్టీ నిధికి విరాళాల సేకరణ చేసే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పార్టీ విస్తరణ కోసం ఖమ్మం రూరల్ మండలంలోని గ్రామాలు, ఎదులాపురం మున్సిపాలిటీలోని అన్ని డివిజన్లో శాఖలు ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ ప్రాంతాలలో ప్రజా సమస్యలను గుర్తించి, తద్వారా ప్రజా సంబంధాలను విస్తృత పరచుకోవడం జరుగుతుందన్నారు . యువ నాయకత్వానికి బాధ్యతలు అప్పగించి అన్ని ప్రజాసంఘాలను నిర్మించడంతోపాటు వాటి ద్వారా బహుముఖ కార్యక్రమాలు చేపట్టి పార్టీ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మండల మహాసభ తీర్మానాలైన రైతులకు రూ. రెండు లక్షలు మాఫీ, 2 లక్షల పైబడిన రైతులకు రెండు లక్షల మాఫీ వర్తింపు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు గుర్తించిన అర్హులందరికీ మంజూరు, ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పేదల ఇండ్లు, స్థలాల సమస్యను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరిష్కరించాలని కోరారు. అలాగే ఖమ్మం రూరల్ మండలంలోని పేద ప్రజలకు ఇండ్లు, స్థలాలు మంజూరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పథకంలో భాగంగా మహాలక్ష్మి రూ. 2వేళా50పవందలు, భూమిలేని వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి రూ. 12000 వేలు, నిరుద్యోగ భృతి రూ. 5000 వేలు, వృద్ధులు, వితంతులు, వికాలాంగుల పెన్షన్లులో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పెంపు చేసి అందజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతో ఉన్న మైత్రి మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రయోజనాల అనుగుణంగా కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, కళింగి మోహన్ రావు, బానోతు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు ఉద్యమాలు నిర్వహిస్తాం

**-కేంద్ర ప్రభుత్వం లంబాడి భాషను 8వ షెడ్యూల్ లో చేర్చాలి:మంగ్యాజీ నాయక్ డిమాండ్**
**-ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,ఇతర సామాగ్రి పంపిణీ**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

లంబాడీల సమస్యల సాధన కోసం నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం తక్షణమే లంబాడి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బోడ మంగ్యాజీ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొత్త లింగాల గ్రామంలో ఎల్ హెచ్ పి ఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం జెండాను మంగ్యాజీ నాయక్ ఎగరవేశారు.ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం గోవింద్రాల హైస్కూల్, గోవింద్రాల,మంగళి తండా ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంగ్యాజీ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల జనాభా కలిగిన లంబాడ సామాజిక వర్గానికి అన్ని రంగాల్లో ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్ ను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుందని ఈ విధానానికి రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి పలకాలని విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు తక్షణమే ఉపాధి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాల అధ్యక్షులు భూక్యా రమేష్ నాయక్, మంగి లాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్, ఎల్ హెచ్ పి ఎస్ డివిజన్ మండల నాయకులు బాధావత్ శ్రీను నాయక్, లాకావత్ రామదాసు నాయక్, హట్కర్ రాంబాబు, భూక్యా రమేష్, లాకావత్ కిషన్, టి బాలాజీ ,ఏ రాము, రవిచంద్ర చౌహన్, బాదావత్ అనిత, శివలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షానికి కూలిన పశువుల షెడ్డు,ఆవు మృతి రూ.3.50 లక్షల నష్టం

**-ప్రభుత్వం పరిహారం అందజేసి ఆదుకోవాలి, - బాధిత రైతు కోయ రామయ్య విజ్ఞప్తి**

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**

బలమైన ఈదు రుగాలులతో కూడిన భారీ వర్షానికి చెట్టు విరిగి పశువుల షెడ్డు పై పడటంతో షెడ్డు పూర్తిగా ధ్వం సం అయిన సంఘటన కామేపల్లి మండలం జాస్తి పల్లి గ్రామంలో చోటు చేసుకుంది.అందుకు సం బంధించిన వివరములు ఇలా ఉన్నాయి.కోయ రామయ్య పశువుల షెడ్డు పై భారీ వృక్షం విరిగిప డటంతో షెడ్డు పూర్తిగా ధ్వంసం అయింది.దీంతో సుమారు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లింది.షె డ్డులో ఉన్న ఆవు మృతి చెందగా మరో ఆవు గా యపడింది.దీంతో సుమారు 50 వేల మేర నష్టం వాటిల్లింది.మృతి చెందిన ఆవుకు ముచ్చర్ల పశు వైద్యాధికారి డాక్టర్ గోపికృష్ణ మంగళవారం పం చినామా నిర్వహించారు.భారీ వర్షానికి పశువుల షెడ్డు కూలిపోవడం,ఆవు చనిపోవడం,మరో ఆవు గాయపడటం వలన కలిగిన నష్టం వివరా లు పేర్కొంటూ బాధిత రైతు రామయ్య స్థానిక తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,పంచాయతీ కార్యద ర్శి రామ్ లాల్ లకు విన్నవించారు.ప్రభుత్వ పరం గా నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని రైతు రామయ్య కోరుతున్నారు.



# నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇండ్లు శంకుస్థాపన కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య హాజరవ్వడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి తెలిపారు

**పర్యటన వివరాలు**

ఉదయం:8.00 గంటలకు మర్రిగూడెం, ఉదయం: 8.30 నిమిషములకు తాళ్ల గూడెం , ఉదయం: 9.00 గంటలకు టేకుల తండా , ఉదయం: 9.30 నిమిషములకు పింజరమడుగు ,ఉదయం: 10.00 గంటలకు పాత లింగాల, ఉదయం :11.00 గంటలకు నెమలిపురి . ఉదయం: 11.30 నిమిషములకు గోవింద్రాల ,మధ్యాహ్నం: 12.00 గంటలకు గోవింద్రాల బంజర ,మధ్యాహ్నం: 12.30 నిమిషములకు రాయి గూడెం ,మధ్యాహ్నం: 1.00 గంటలకు బర్లగూడెం , మధ్యాహ్నం: 2.30 నిమిషములకు గరిడేపల్లి, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన కార్యక్రమం కలదు కావున మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# భీక్యతండా గ్రామంలో ఘనంగా సీత్లా వేడుక..

**-పాడిపంటల సమృద్ధికి దాటోడీ పండుగ..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై1) మండలంలోని అప్పాయిగూడెం పంచాయతీ బీక్యతండాలో మంగళవారం సీత్లా(దాటోడీ) పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాడిపంటల సమృద్ధికి బంజార గిరిజనులు ఈ దాటోడి వేడుకను నిర్వహించటం ఆనవాయితీ. గిరిజనుల్కైన లంబా డీలు (బంజారాలు) పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ. ఆ రోజు సీత్లా భవానీని పూజిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా భవానీ దేవత కాపాడుతుందని బంజారాల నమ్మకం. ఆషాఢమాసంలో మంగళవారాలలో ఈ పండుగను జరుపుతారు. తండాల సరిహద్దులో (పొలిమేరల) సీత్ల భవానీని ప్రతిష్టిస్తారు. పురుషులంతా కోళ్లు, మేకలతో డప్పు వాయిద్యాలు వాయిస్తూ, మహిళలు బోనాలు ఎత్తుకుని నఅత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు.అమ్మవారికి న్కెవేద్యంగా గుగ్గిళ్లు,లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్లు మేకలను బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తారు. అందుకనే దీనిని దాటోడీ అని అంటారు.



# ఫిజియోథెరపీని వినియోగదారులు సద్వినియోగం చేసుకోండి...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై1) మండల కేంద్రంలో దివ్యాంగ చిన్నారులకు నిర్వహించే ఫిజియోథెరపీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఈఆర్పీ టీ.శ్కైలజా కోరారు.సింగరేణి మండల వనరుల కేంద్రంలో ఫిజియోథెరపీ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దివ్యాంగుల చిన్నారుల ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈసందర్భంగా ఐఈఆర్పీ మాట్లాడుతూ దివ్యాంగ చిన్నారులలో ఫిజియోథెరపీ ఎంతో ఫలితాన్ని ఇస్తుందన్నారు. శిబిరాన్ని వచ్చే పిల్లలతో పాటు సహాయకులకు రవాణా భత్యం ఉంటుందని తెలిపారు.ప్రతి వారం మంగళ,శుక్ర వారాల్లో శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ శిబిరాన్ని ఎంఈవో దుగ్గిరాల జయరాజు పరిశీలించారు.

# ఈనెల 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### కార్మికుల పట్ల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి
### కార్మిక నల్ల చట్టాలను తీవ్రంగా వ్యతిరేకించాలని
### ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ఏవిఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏఐటీయుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐటీయుసి అధ్యక్షులు కంచర్ల జమలయ్య హాజరయ్యారు. ఈ సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ కార్మికులు నలభై ఏళ్ల అనేక పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ నిరంకుశ విధానానికి వ్యతిరేకంగా ఈనెల 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులకు హక్కులుగాఉన్న చట్టాలను ఏ ప్రభుత్వాల దయతో రాలేదని, కార్మికులు హక్కుల కొరకు తమ రక్తాన్ని చిందించి పోరాడి సాధించుకున్నవని గుర్తు చేసారు. కార్మికులు సాధించిన చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టాల్సిన అవసరం ఏముందని కేంద్ర ప్రభుత్వాన్ని,ప్రధానిని ప్రశ్నించారు. మోడీకి కార్మికుల పట్ల ప్రేమ ఉంటే..లేబర్ కోడ్ లను రద్దుచేసి వారి సమస్యలను పరిష్కారించి కార్మిక చట్టాలను పట్టిష్టంగా అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 ఏళ్ల పాలనలో సంఘటిత కార్మికుల సంక్షేమానికి సంవత్సరానికి కేవలం పది వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. ఆయన పాలనలో కార్మిక సంక్షేమం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో కార్పొరేట్ల శక్తులకు రూ 16 లక్షల 53 వేల కోట్ల రుణాలను మాఫీ చేసినట్లు జమలయ్య వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సంపద సృష్టికర్తల మీద ఎంత ప్రేమ ఉన్నదో ఈ లెక్కలే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఎంపీలకు వేతనాలను పెంచుకున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల కనీస వేతనం రోజుకు 375 రూపాయల నుంచి 90 రూపాయలకు కుదిరించడం దారుణమన్నారు. నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన లేబర్ కోడ్ లు అమల్లోకి వస్తే కార్మికుల జీవితం అగమ్యగోచరంగా తయారవుతుందని, తద్వారా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కార్మికుల ఉపాధి కొరకు ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై మోడీ వేటు వేశారని జమలయ్య తెలిపారు. పని దినాలను,వేతనాలను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో స్పష్టమైందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్నాయని, పెట్రోల్,డీజిల్, వంటగ్యాస్ ల ధరల పెరుగుదల కారణంగా రవాణా రంగంలోని కార్మికులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సంఘటిత,అసంఘటిత రంగంలోని కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల సాధనకై జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులందరూ ఏకమై విజయవంతం చేయాలని జమలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, ఏఐటీయూసీ నాయకులు గుడిమెట్ల సీతయ్య, ఎస్కె చాంద్ పాషా,వల మల్ల సామేలు, నిమ్మటూరి లచ్చయ్య,పానుగంటి మహేష్, గార్లపాటి వీరభద్రం,బాపట్ల పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య అధికారికి సమ్మె నోటీసు అందజేత



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల9న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయు ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల వైద్య అధికారికి సమ్మె నోటీసు ను ఆశ వర్కర్ల అందజేసినట్లు మంగళవారం తెలిపారు. అనంతరం యూనియన్ నేత మజహరి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులకు , అనుకూలంగా పనిచేస్తున్నారని, కార్మిక ,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నరని ,అందులో భాగంగా కార్మిక చట్టాలను రద్దు చేసి ,వాటి స్థానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చించారని, లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు, ఈనెల 9 తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కదుడుల వీరన్న, స్వరూప, శిరోమణి, చైతన్య, మంగ, నీల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం






**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలం లోసిపిఐ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు పార్టీ మండల కార్యదర్శి గుగులోతు. రామచందర్ మంగళవారం తెలిపారు. టేకులపల్లి మండల 13వ మహాసభ లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె షాబీర్ పాషా, ఇల్లందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె. సారయ్య ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు తెలిపారు. నూతన కార్యదర్శి వర్గం ఐదుగురు, కార్యవర్గం11 మంది, కౌన్సిల్ 27 మందిని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గుగులోత్ రామ్ చందర్ ,సహాయ కార్యదర్శులుగా అయిత శ్రీరాములు,ఐల నాగార్జున చారి, కార్యదర్శి వర్గం ఎజ్జు భాస్కర్, గుగులోత్ శ్రీను,కార్యవర్గం బానోత్ వీరన్న, కిర్లపూడి సుందర్ పాల్, దేగల రమేష్ ,గుగులోత్ సోనీ ,జోగా కృష్ణవేణి,రాయల ఇందిరాలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యదర్శి రామ్‌చందర్ మాట్లాడుతూ,మండలంలోని అన్ని పంచాయతీలో పార్టీని బలో పేతం చేస్తానని ,నా వంతు కృషి చేస్తానని ,పార్టీ అభివృద్ధితో పాటు ,కార్మికుల హక్కుల కొరకు పోరాటం చేస్తామని, ప్రజాసంఘాలను ఏర్పాటు చేసి ,నూతన నాయకత్వాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

# మరణించిన కుటుంబాలకు న్యాయం చేయాలి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రమైన టేకులపల్లిలో సంగారెడ్డి జిల్లా పాశ మైలారం లో భవనం కూలి మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం ఐఎఫ్ టియు ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. భవనం కూలి 37 మంది కార్మికులు మరణించారని, మరి కొంత మంది కార్మికులు క్షతగాత్రులైనారని, దీనికంతటికి ప్రభుత్వమే కారణమని ,వారి నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా భావించాలని, ఆ ఫ్యాక్టరీ పై ,అధికారులపై, చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా టేకులపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్.మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని సీగాసి, కెమికల్ ఫ్యాక్టరీ లో 37 మంది కార్మికులు మృతి చెందడం బాధాకరమన్నారు .ఆ ఫ్యాక్టరీ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని, జాగ్రత్తలు చెప్పకపోవడమేనని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, మరణించిన కుటుంబాలకు రూ 1కోటి ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సౌకర్యం, వారి పోషణ నిమిత్తం ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియుజిల్లా నాయకులు ఆర్.ఉపేందర్, వెంకన్న, వీరస్వామి, మహేష్ ,రఘు, రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు ఘన సన్మానం



**చర్ల, సూర్య (మేజర్‌న్యూస్)–** ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని చర్ల మండలం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిక, మొబైల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, హెూమియోపతి వైద్యురాలు డాక్టర్ పూజలను సిబ్బంది ఘనంగా సన్మానించారు. డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సిబ్బందికి రోగులకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో తాము వైద్య వృత్తిని అభ్యసించామని, ఏజెన్సీలో వైద్య సేవలు అందించడం తమకు ఎంతో తృప్తిగా ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ గొంది వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు కనకదుర్గ, రాంప్రసాద్, స్టాఫ్ నర్సులు సరస్వతి, ఉమ, సుశీల, ఫార్మసిస్టు నరసింహారావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ ఊర్లో అభివృద్ధి గ్రామస్తులదే..

### నిధుల లేక వెలగని వీధి దీపాలకు కొత్త లైట్లు ఏర్పాటుచేసిన యువత..





**దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్) –** ఈ రోజుల్లో మనకు అవసరం లేని పని మనకెందుకులే అంటూ చూసి చూడనట్టు వ్యవహరిస్తుంటే ఆ గ్రామంలోని యువత మాత్రం సమస్య అంటే ముందుండి అన్ని వారే దగ్గరుండి చేసుకుంటారు..ఎవరో వస్తారు ఎవరో చేస్తారు అనే ఆలోచన లేకుండా యువత గ్రామస్తుల సహాయంతో వారి మిత్రబృందంతో కలిసి నగదును ఏర్పాటు చేసుకొని గ్రామానికి కావలసిన పనులు చేసుకుంటారు. ఇంతకీ ఆ గ్రామానికి సంబంధించిన వివరాలు కి వెళ్తే.. దుమ్ముగూడెం మండల కేంద్రంలోని లక్ష్మీనగరం గ్రామం యువతే అన్ని పనులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. గత కొద్ది రోజులుగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల లేదని గ్రహించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సొంత ఖర్చులతో గ్రామంలోని నిధులను సేకరించి దగ్గరుండి పాఠశాలను ఏర్పాటు చేశారు. అదే గ్రామానికి చెందిన పూజారి రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నగదును సేకరించి అందించారు. ఈ క్రమంలో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం పంచాయతీలకు నిధులు లేక పాలన పట్టించుకోకపోవడంతో మండలకేంద్రంలోని లక్ష్మీనగరం గ్రామంలో వీధిలైట్లు లేక ఇబ్బందులకు గురవుతున్నారని యువత సోషల్ మీడియా వేదిక వారి సమస్యను వెలిగించుకుంటూ ఎవరి గురించి ఆలోచించవద్దు మన సమస్యను మనమే పరిష్కరించు కుందామని ముందుకు వచ్చి స్వచ్ఛందంగా వీధిలైట్లు కొనుగోలు చేసి వాటిని ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలోని మంచినీటి సమస్య వచ్చినప్పుడు కూడా యువత దగ్గరుండి ఆ సమస్యను తీర్చడంలో ముందున్నారు. ఇలా గ్రామంలోని ప్రతి సమస్యను ముందుండి చేపడుతున్నటువంటి లక్ష్మీనగరం యువకులు మస్తాన్ బాబు, గోసుల వెంకటేశ్వరరావు, వీరేందర్ రెడ్డి, శివకాంత్ రెడ్డి, హరిబాబు, రాంబాబు, సందీప్ రెడ్డి వారి మిత్రులను పలువురు గ్రామస్తులు సీనియర్ సిటిజెన్లు ప్రత్యేకంగా అభినందించారు.

## కామరం భీమ్ విద్యార్థి నిలయంకు వనవాసికు శివరాజు బ్రదర్స్ వితరణ



చర్ల, సూర్య (మేజర్ న్యూస్) – చర్ల మండల కేంద్రంలోని వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో నడపబడుతున్న కొమరం భీమ్ విద్యార్థి నిలయంకు చర్లకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎస్ ఎస్ ఎస్ రవికుమార్, ఆయన సోదరుడు శ్రీ సీతారామ ఆయిల్ బంక్ మేనేజర్ కృష్ణ కిషోర్ లు వారి తండ్రి శివరాజు ఆంజనేయులు జయంతి సందర్భంగా విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు 25 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఫార్ములా గ్రామాలకు చెందిన విద్యార్థులకు వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పడం అభినందనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనవాసి ఉపాధ్యక్షులు జవ్వాది మురళీకృష్ణ,కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ గొంది ప్రసన్నకుమారి, నిలయ కమిటీ సభ్యులు రాజేష్, శివరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌ను రద్దు చేయాలి..

**ఈనెల 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి : సిఐటియు**



దుమ్ముగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)– ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని దుమ్ముగూడెం, పర్ణశాల,నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లకు ఆశ వర్కర్లతో కలిసి సమ్మె నోటీసులను అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూకేంద్రంలోకి అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేయాలని భావిస్తున్నదని అందులో భాగంగానే కార్మిక వర్గం పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తుందన్నారు. ఇవి అమల్లోకి వస్తే భారత కార్మికవర్గం త్యాగాలతో సాధించుకున్న హక్కులన్నీ హరించబడతాయి. తక్షణమే కార్మిక లేబర్ కోడ్ రద్దుచేసి ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశ కార్యకర్తలందరూ జూలై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నక్క భద్రమ్మ భాగ్య సుజాత మాజీ జానకీ సరస్వతి రేణుక సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో కరెంటు పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– వర్షాకాలం సీజన్లో కరెంటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాటసారులు రోడ్ల పక్కన నడుస్తున్న సమయంలో కరెంటు స్తంభాలను తాకవద్దు. ఎందుకంటే వీస్తున్న గాలుల మూలంగా కరెంటు వైర్లు స్తంభాల పై పడటంతో వాటి గుండా కరెంటు పాస్ అవుతుంది. తద్వారా పక్క గుండా వెళ్లే వాళ్లు ఆ స్తంభాన్ని తగలడంతో విద్యుత్ షాక్ కు గురై ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయి. గతంలో కూడా అనేకమంది ఈ సంఘటనలలోమృత్యువాత పడ్డారు. అదేవిధంగా వ్యవసాయదారులు విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి ఆన్ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. కరెంటు వైర్లు ఒక్కొక్కసారి తెగిపోయి వాటి గుండా విద్యుత్ ప్రచారం జరుగుతుంటుంది. ఇది గమనించని రైతులు మోటార్ల వద్దకు వెళ్లి అనేకసార్లు షాక్ తో మరణించడం కూడా జరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో ముసురు ప్రభావం ఉండటం మూలంగా ఇళ్లలో బట్టలు ఆరేయడానికి ఇనుప వైర్లను వాడుతుంటారు. సర్వీస్ వైర్ గాని, ఇతర విద్యుత్ ప్రసారం జరిగే వైర్లు గాని వాటి మీద పడినప్పుడు వాటి గుండ విద్యుత్ ప్రసారం జరుగుతుంది. అయితే ఇది గమనించని గృహిణులు బట్టలు ఆరవేయడానికి వెళ్లడంతో విద్యుత్ షాక్ కు గురై ఇటీవల అనేక ప్రమాదాలు జరిగాయి. కాబట్టి ఇళ్లలో ఇనుప వైర్లకు బదులు ప్లాస్టిక్ తాడు ను ఉపయోగించి బట్టలు ఆరవేసుకుంటే ఇలాంటి ప్రమాదాల నుండి బయటపడవచ్చు. అదేవిధంగా అడవుల్లో వేటగాళ్లు విద్యుత్ వైర్లను అమర్చి వన్య ప్రాణులను వేటాడుతుంటారు. అడవుల గుండా వెళ్లే రైతులు ఈ తీగలను గమనించి వెళ్ళాలి ఎందుకంటే గతంలో కూడా ఇది వైర్లు తగిలి అనేకమంది మృతి చెందారు. అంతేకాకుండా వీధుల్లో హరితహారం, పచ్చదనం కోసం గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో మొక్కలు నాటారు ఈరోజు అవి పెరిగి పెద్దవి కరెంటు వైర్లను తాగుతున్నాయి. ఈ ముసురు సమయంలో వాటి గుండా విద్యుత్ ప్రచారం జరుగుతుంటుంది కాబట్టి ప్రజలు చెట్లను కూడా తాకడం ప్రమాదకరమని సూచిస్తున్నారు.

## ప్రగళ్ళపల్లి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి మండలాన్ని సస్యశ్యామలం చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**




దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– ప్రగళ్ల పల్లి వద్ద ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి దుమ్ముగూడెం మండలాన్ని సస్యశ్యామలం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గంగోలు వివిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఐ 20 మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ముందుగా పార్టీ జెండాను మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ ఆవిష్కరించారు. అనంతరం కిలిమి ఎల్లారెడ్డి పాయం ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ తో ఈ ప్రాంత రైతులకు తీవ్ర అన్యాయం జరిగి సార్వంతమైన నేలను కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి దృష్టికి కూనం నేని సాంబశివరావు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రగల్లపల్లి వద్ద ఎత్తిపోతల పథకం పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పేరుతో ఇక్కడ భూములు కోల్పోతే మరోచోట రైతులు లాభపడుతున్నారని తెలిపారు.అందుకోసం ప్రగల్లపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా మాత్రమే ఈ ప్రాంత రైతాంగానికి సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా వందల బీడు భూములు సాగులోకి వస్తాయని గుర్తు చేశారు. దీంతోపాటు భద్రాచలం సమీప ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో విలీనం చేయాలని వివరించడం జరిగిందన్నారు. ఎక్కడ అధికారంలో ఉన్న లేకున్నా ప్రతినిత్యం పేదల ప్రక్షాళన నిలబడింది సిపిఐ మాత్రమేనని గుర్తు చేశారు. రైతులకు స్వామినాదన్ సిఫారసు మేరకు మద్దతు ధరను ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎర్రజెండా ఉద్యమాలకు భయపడి ప్రభుత్వ పాలనలో పథకాలను అమలుపరచటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైంది అన్నారు ఎన్ని అవరోధాలు వచ్చిన నేటికీ చెక్కుచెదరకుండా పార్టీ మనుగడ ఉందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోలోజ్ అయోధ్య మాట్లాడుతూ పోడు సాగుతారులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న రైతులను గుర్తించి పోడు సాగుదారులకు పట్టాలు అందించాలని వారు డిమాండ్ చేశారు.రైతులకు అన్యాయం చేస్తే సిపిఐ ఊరుకోదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు, బొల్లోజు వేణు,పాయం ఎర్రయ్య, మడకం ముత్తయ్య,కాకా వెంకటేశ్వర్లు,పాయం రాజు, పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ నిర్మించడం బాధాకరం

**వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో గత 40 సంవత్సరాల క్రితం అప్పటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జలగం ప్రసాదరావు ప్రారంభించిన బస్టాండ్లో సంబంధిత ఆర్టీసీ అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు పెట్రోల్ బంక్ నిర్మాణానికి లీజుకు ఇవ్వటం పట్ల పట్టణ వేద పండితులు, అంతర్జాతీయ అవార్డు గ్రహీత, కామవరపు విజయ మారుతి శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలపల్లి నుండి దమ్మపేట వరకు బస్ సర్వీసులు ఏర్పాటు చేయాలని గతంలో సంబంధిత ఆర్టీసీ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న బస్ సర్వీసులను ఏర్పాటు చేయకుండా బస్టాండ్ బాగోగులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన అధికారులు ఇప్పుడు ఎలా? బస్టాండ్‌ను పెట్రోల్ బంకుకు లీజుకు ఇచ్చారని ఆయన అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో అన్ని విధాలుగా సౌకర్యం కలిగిన రోడ్డు పక్కనే అప్పటి గ్రామ పెద్దలు బస్టాండు నిర్మాణానికి పూనుకొని ప్రజల కోసం బస్టాండ్ ను నిర్మాణం చేస్తే బస్టాండ్ ను పట్టించుకోకుండా దానిని శిథిలావస్థకు చేరుకునేలా చేసింది సంబంధిత ఆర్టీసీ అధికారులు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలోనే బస్టాండ్ అనేది ప్రజల హక్కు అని సంబంధిత అధికారులు గ్రామసభలు ఏర్పాటు చేయకుండా లీజుకు ఎలా ఇస్తారని ఆయన అన్నారు ప్రస్తుతం ఉన్న బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో నూతనంగా బస్టాండ్ ను నిర్మాణం చేసి ప్రయాణికులకు బస్సు సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంకును నిర్మాణం చేస్తే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. బస్టాండ్ ప్రాంగణంలో పెట్రోల్ బంక్ అవసరం లేదని ప్రజలను కాదని నిర్మాణం చేపడితే స్థానికులు ఉద్యమిస్తారని అన్నారు.

## సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఘనంగా జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో జాతీయ డాక్టర్ల దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీసీ రాయ్ అందించిన వైద్య సేవలను గుర్తించిన ప్రభుత్వం 1991 నుండి ప్రతి ఏడాది జులై 1వ తేదీ ని డాక్టర్స్ డే గా జరుపుకుంటున్నామని తెలియజేశారు. 'వైద్యో నారాయణో హరి' అన్నది భారతీయ సంస్కృతి అని, ప్రాణం పోసేది బ్రహ్మ అయితే.. పునర్జన్మ నిచ్చేది వైద్యులు.. అని అన్నారు. వైద్యుడు దేవుడితో సమానం అని కనిపెంచిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పించే గురువు తర్వాత దేవుడిగా భావించేది వైద్యుడినే అని పునరుద్ఘాటించారు. రోగికి ప్రమాదకరంగా ఉంటే ఏ సమయమైనా ఆస్పత్రికి చేరుకొని చికిత్స అందిస్తున్నందుకు సింగరేణి డాక్టర్లను అభినందించారు.సింగరేణి సంస్థ కార్మికుల,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, సింగరేణి యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం, పౌష్టికాహారం అందిస్తుందని, కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. సింగరేణి వ్యాప్తముగా అన్ని ఆసుపత్రులలో అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరచుకున్నామని మరియు స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకున్నామని కావున సాధ్యమైనంత మేరకు రిఫరల్స్ ను తగ్గిస్తూ, కార్మికులకు మెరుగైన వైద్యాన్ని మన దగ్గరే అందించాలని తెలిపారు. మందుల కొరతను కూడా తగ్గించామని తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్లు అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఉత్తమ సేవలందించిన డాక్టర్స్ మాలతి, టి ఆనంద్ సుధాకర్, ఆర్.కృష్ణ మూర్తి, హనుమంతరావు, జేపి.రవి కుమార్, ఎస్.శ్రీనివాస రెడ్డిలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏసిఎంఓలు ఎం.ఉష, జి.సునీల్, గైనకాలజిస్ట్ మాలతి, డివై.పిఎం పి బొశ్వంత్ అవినాష్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు పొడ్లు, పెన్నులు, పెన్సిల్లు వితరణ చేసిన దేవీలాల్ నాయక్



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో,ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు,రాష్ట్ర అధ్యక్షులు,ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాండురంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకంగా పొడ్లు,పెన్నులు, పెన్సిల్లు వితరణ చేసారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకుని తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు,ఊరి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా లక్ష్యాలను సాధించాలని,పేద విద్యార్థులకు విద్యకు అవసరమైతే తనను సంప్రదించాలని, వారి విద్యాభివృద్ధికి తమవంతు సాయం చేస్తానని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టీయూఎఫ్) జిల్లా అధ్యక్షులు ఎండీ మంజూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నదే భవిష్యత్తరాలు అంటే మీ గురించేనని,ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ విద్యార్థులకు, నిరుద్యోగులకు అన్యాయం జరిగిందనే,పోరాటం చేసి, ఆత్మబలిదానాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నదే మీ గురించని, పోటీతో చదివి లక్ష్యాలను సాధించి, ఉన్నత జీవితం గడపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవభక్తుని శ్రీనివాస్,సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరామయ్య, అంకయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు సోమయ్య, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బాషాగారు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నాగరాజు, జోషి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – పాల్వంచ పట్టణంలో పాకాలపాటి కృష్ణయ్య సంస్కృతిక కళాపీఠం మరియు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, సంగీత నాటక అకాడమీ హైదరాబాద్ సౌజన్యంతో ఈనెల 28 నుండి మూడు రోజులపాటు జరుగు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు మంగళవారం ముగిసాయి. ముగింపు మూడవరోజులో భాగంగా జానపద కళాకారుడు దూడల బుచ్చయ్య ప్రదర్శించిన గొల్ల సుద్దులతో ప్రారంభమై శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి నాట్యమండలి పాపకొల్లు వారు ప్రదర్శించిన శ్రీ రామాంజనేయ యుద్ధం ఘట్టం అలరించాయి. జాతీయస్థాయి ఏకపాత్రాభినయ పోటీలలో అనంతపురం జిల్లాకు చెందిన తిమ్మయ్యపల్లి ఆనంద రెడ్డి మయసభ దుర్యోధన, హైదరాబాద్ ఎం. అర్జున్ రావు ప్రదర్శించిన మహారథి కర్ణ, చిలకలూరిపేటకు చెందిన సింగర కొండయ్య చౌదరి ప్రదర్శించిన శ్రీకృష్ణరాయబార దృశ్యం, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కె. భాస్కరరావు నక్షత్రకుడు, చందర్లపాడు కు చెందిన కే. దుర్గారావు నారద పాత్ర, బాపట్ల కు చెందిన, ఎన్. తారకరామారావు బాలనాగమ్మ నాటకంలో తిప్పడు పాత్ర, చీరాలకు చెందిన సంఘాని ఏడుకొండలు ప్రదర్శించిన పల్నాటి యుద్ధం బాలచంద్రుడు, జమలాపురానికి చెందిన పంఢ్ల వెంకటేశ్వర్లు మాయల పకీర్ ఏకపాత్ర, పాపకొల్లు గ్రామానికి చెందిన వెంకట లాలయ్య ప్రదర్శించిన కర్ణుడు, పి వెంకటేశ్వర్లు ప్రదర్శించిన శ్రీకృష్ణ పాత్ర, ఏకపాత్రాభినయం, పాత గాజామీ గూడెం బెజవాడ వెంకటస్వామి ప్రదర్శించిన బ్రహ్మంపాత్ర, స్థానిక వెంగళరావు నగర్ కాలనీకి చెందినముత్యాల నాగాచారి పోతులూరయ్య, పెనుబల్లి నుండి సిహెచ్ వీరస్వామి హరిశ్చంద్ర కాటిసీను, పలనాడు ముఖ్యేల్లపాడు సంద్రా గురులింగయ్య వీరాంజనేయ పాత్ర, సత్తుపల్లి నుండి హుస్సేన్ విష్ణుమూర్తి పాత్ర ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. అనంతరం శ్రీగణపతి సర్దార్ కేశవరావు కళానాట్యమండలి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర, నాటక సమాజాల సమైక్య ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ముల్లంగి గాబ్రియల్ కిన్నిర్వాహకులు ఆత్మీయ సత్కారం చేసారు.ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షుడు యాసం నేని వెంకటేశ్వర్లు, కమిటీ కన్వీనర్లి కొండ వెంకన్న, వ్యవస్థాపక అధ్యక్షులు పాకాల పాటి రోశయ్య చౌదరి, న్యాయ నిర్ణేతలు తాటికొండాల నరసింహారావు, పంతంగి చెన్నారావు, సీనియర్ రంగస్థల నటులు ఈ. హరినాథ్,ఇనపనూరి ఇంద్ర కుమార్, గాయని రాణి మాత, బండి ఎల్లారావు,ఉద్యమ సంఘ నేత మంజూర అలీ ఖాన్, ఉద్యమకారుల సంక్షేమ సంఘం సయ్యద్ రషీద్, స్థానిక కళాకారులు పాతూరు రామ్మోహన్ రెడ్డి, ఎస్ కే భాష, ఎస్.కె కాశీం, వసంత కుమార్, మూడు లక్ష్మణ్, కస్నా శ్రీనివాసరావు , ధర్మరాజుల శంకర్రావు, సున్నం వీరాచారి పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సిగాసి ఫ్యాక్టరీ ప్రమాదంపై సమగ్ర న్యాయవిచరణ జరిపించాలి

### మృతి చెందిన కుటుంబాలకు రూ 2కోట్ల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### జిఎల్ బికెయూ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కట్ట విశ్వనాథ్,కందగట్ల సురేందర్



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని పాశం మైలారంలోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో పదుల సంఖ్యలో కార్మికులు మరణించడం అనేకమంది తీవ్ర క్షతగాత్రులైన సంఘటనపై సమగ్ర న్యాయచారణ జరిపించాలని గోదావరి లోయ బొగ్గు గని కార్మిక యూనియన్(జిఎల్ బికెయూ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కట్ట విశ్వనాథ్ కందగట్ల సురేందర్ లు డిమాండ్ చేసారు.కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఐఎఫ్ టి యూ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఈ సంఘటనకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని, ఈ దుర్ఘటనకు ఫ్యాక్టరీలో తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం, లేబర్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్ల ఇన్స్పెక్షన్ లేకపోవడం వలన జరిగిందని జిఎల్ బికెయూ అభిప్రాయపడుతుందన్నారు. మరణించిన క్షతగాత్రులైన కార్మిక కుటుంబాలను అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తుందన్నారు. సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తక్షణమే ప్రాసిక్యూట్ చేసి, సెక్షన్ 304 కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, మరణించిన కార్మికులకు ఒక్కొక్కరికి రూ 2కోట్ల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబానికి ఒక ఉద్యోగాన్ని ఇవ్వాలన్నారు. తీవ్రంగా క్షతగాత్రులైన కార్మికులకు ఒకరికి రూ 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కార్పొరేట్ స్థాయి లో వైద్యాన్ని ప్రభుత్వ పరివేక్షణలో యాజమాన్యం, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వారు( కార్మికులు) సంపూర్ణంగా కోలుకునే వరకు వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముగ్గురు పై బైండోవర్ కేసులు నమోదు

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ): మండలంలోని గోవిందపురం ఎల్ గ్రామంలో ముగ్గురు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ పొదిల. వెంకన్న తెలిపారు. గ్రామానికి చెందిన ముగ్గురి మధ్య గొడవలు జరుగుతు న్నందున, గ్రామంలో పరిస్థితులు సున్నితంగా ఉన్న క్రమంలో శాంతి భద్రతలను పరిరక్షించేందుకుగాను వీరిని బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, గంజాయి, పేకాట , కోడి పందాలు ,మాదకద్రవ్యాల వినియోగం లాంటి నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మధ్యవర్తిత్వం పేరుతో అసత్య ప్రచారాలు చేస్తూ... ఎవరైనా పోలీస్ పేరుతో ఫిర్యాదు దారులను, బాధితులను ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఎస్ ఐ వెంకన్న తెలిపారు.

# పురుగుల మందు తాగి మహిళ మృతి

దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – కుటుంబ గొడవల కారణంగా పురుగుల మందు తాగి వివాహిత మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. ఈ సంఘటన సంబంధించిన పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. దుమ్ముగూడెం మండలం నందుల చెలక గ్రామానికి చెందిన గుండి నాగమణి (30) ఆమె భర్త భద్రయ్య కుటుంబ గొడవల కారణంగా జూన్ 22 తారీఖున పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయాతం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు నాగమణిని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తుండగా మంగళవారం మృతి చెందింది. ఈ ఘటనపై మృతురాలి భర్త గుండి భద్రయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం పోలీస్ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై గణేష్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# డాక్టర్స్ డే సందర్భంగా మొక్కతో శుభాకాంక్షలు



కొత్తగూడెం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్) – జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయ నేచర్ క్యూర్ సెంటర్ నిర్వాహకులు, నేచురోపతి ప్రాక్టీషనర్, హీలర్. జి. సుగుణారావు కు మొక్కల ప్రేమికురాలు చిన్నారి నైనికా రజ్వా మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారితో పాటు శుభాకాంక్షలు అందజేసినవారిలో మొక్కలప్రేమికుడు, హరిత దీక్ష వ్యవస్థాపకులు, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, తెలుగు వెలుగు ఛానెల్ అధినేత పూర్ణ చందర్ రావు, ప్రకృతి ఆశ్రమం సభ్యులు దయానంద సాగర్, శోభారాణి లు పాల్గొన్నారు.కాగా..ఇటీవల చిన్నవయసులోనే ప్రకృతి పరిరక్షణలో భాగంగా శుభాశుభ కార్యక్రమాలకు, ప్రత్యేకత కలిగిన రోజులను పురస్కరించుకొని మొక్కలతో శుభాకాంక్షలు, అభినందనలుతెలియ చేస్తున్న చిన్నారి నైనికా రజ్వా ను, ఆమెకు తోడ్పాటు అందిస్తున్న తండ్రి దశరథ్ రాజ్వాలను సుగుణా రావు, పూర్ణచంద్రరావు, రాజశేఖర్ లు అభినందించారు.

# ఈ నెల 9 న జరుగు సింగరేణి సమ్మె ను జయప్రదం చేయండి

### అఖిలపక్ష సంఘాల పిలుపు



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 9న జరుగు దేశ వ్యాప్తంగా జరుగు సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్ష సంఘాలు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా సింగరేణిలో సమ్మె ను విజయవంతం చేయాలని ఏఐటీయూ సి, ఐఎన్ టీయుసి, సిఐటీయు, టీబీజికెఎస్, ఐఫ్ టీయు, తదితర సంఘాలతో అఖిలపక్ష సన్నాహక సమావేశం రుద్రంపూర్ సిపిఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ కేంద్రం లోని మోదీ ప్రభుత్వం చేపడుతున్న కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక నియంతృత్వ విధానాలకు నిరసనగా జరుగు సింగరేణి సమ్మె లో కార్మిక వర్గం సంపూర్ణంగా పాల్గొనాలని కోరారు. ఇందులో భాగంగా బుధవారం ఉ 7.00గంటలకు జి కె ఓసీ లో అఖిల పక్ష సంఘాల ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూ సి నుండి మల్లికార్జున్, ఐఎన్ టీయూసి నుండి ఎండీ రజాక్, సిఐటీయు నుండి విజయగిరి శ్రీనివాస్, టీబీజికెఎస్ నుండి గడప రాజయ్య అదేవిదంగా జి వీరాస్వామి, ఎస్ కె గౌస్, శేషగిరి, సాంబమూర్తి, హుమాయూన్, ఎం ఎస్ కె ప్రసాద్, శ్రీనివాస్, చిలక రాజయ్య, గోపు కుమార్, మల్లారపు కొమరయ్య, మల్లికార్జున్, సీతారామరాజు, సి హెచ్ కుమార్, సమ్మయ్య,భానుకమల్, టీ వెంకటేశ్వర్లు, కొమరయ్య, దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వంతెన వద్ద వాహనాల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేదు

### ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ : ఖమ్మం నగరంలోని కాల్వవొడ్డు నుండి నాయుడు పేట మున్నూరు వంతెన వద్ద వాహనాల రాకపోకల ఏటువంటి అంతరాయం లేదని ట్రాఫిక్ ఇనస్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. నాయుడు పేట నుండి మున్నేరు వరకు గల డ్రైనేజ్ కాలువ పూడిక పనులను చేపట్టడం వల్ల మంగళవారంసాయంత్రం 7:00 గంటల నుండి 8:30 గంటల వరకు ట్రాఫిక్ మళ్ళించడం జరిగిందని 8:30 గంటలకు తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు. కొంతమంది మున్నేరు వరద పెరుగుతుంది కాబట్టి ట్రాఫిక్ మళ్ళించారని సోషల్ మీడియా వేదికగా చేస్తున్న తప్పుడు ప్రచారం నమ్మవద్దని సూచించారు.